నవతెలంగాణ
నిజామాబాద్-కామారెడ్డి
1
గురువారం 05 జనవరి 2023

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-దోమకొండ

కడుపు నొప్పి బాధ భరించలేక జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్ల ఘటన మండలంలోని అంచానూర్ గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్ఐ సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన లస్మయ్య (57) గత కొన్ని రోజులుగా కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. ఆ బాధ భరించలేక జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని కోడలు లక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా మృతుని భార్య గత ఎనిమిదేండ్ల క్రితం చనిపోయింది.

మాస్టర్‌ప్లాన్‌లో భూమి పోతోందని రైతు ఆత్మహత్య

- మృతదేహంతో ఆందోళనకు రైతుల యత్నం
- అడ్డుకున్న పోలీసులు
- కామారెడ్డిలో ఉద్రిక్తత

వివరాలు మెయిన్‌లో..



నవతెలంగాణ-కామారెడ్డి టౌన్

మాస్టర్‌ప్లాన్‌లో భూమి పోతోందన్న బెంగతో రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన కామారెడ్డి జిల్లాలో బుధవారం చోటుచేసుకుంది.

నిజామాబాద్‌కు

మోడల్ కేరీర్ సెంటర్ మంజూరు

- ఫలించిన మూడేండ్ల కృషి
- జిల్లా యువతకు ప్రయోజనం

నవతెలంగాణ-నిజామాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

నిజామాబాద్ జిల్లాకు ఎట్టకేలకు మోడల్ కేరీర్ సెంటర్(ఎంసీఐ) మంజూరయ్యింది. నిరుద్యోగ యువతకు అవసరమైన నైపుణ్య శిక్షణతో పాటు విద్యార్థులకు కేరీర్‌కు సంబంధించిన గైడెన్స్‌ను ఈ ఎంసీఐ నుంచి లభించనుంది. జిల్లాలో ఏ రకమైన పరిశ్రమలు ఉన్నాయి? ఆ పరిశ్రమలకు మానవ వనరులను అందించేందుకు ఎలాంటి శిక్షణ అవసరం? ఏ విధంగా తర్ఫీదు చేయాలన్న అంశాలను ఈ కేంద్రం పర్యవేక్షించనుంది. ఇటు పరిశ్రమలకు అవసరమైన స్కిల్ వర్కర్స్‌ను అందించడం, మరోవైపు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడం ఈ కేంద్రాలు ప్రధాన లక్ష్యం. జిల్లాలో ఉపాధి కార్యాలయ అధికారుల కృషికి ఎట్టకేలకు ఫలితం దక్కింది.

ఓ వైపు ఉద్యోగాలు లభించడం లేదని యువత వాపోతుంటే.. మరోవైపు సరైన అభ్యర్థులు లభించడం లేదని పారిశ్రామికవేత్తలు వాపోతున్నారు. ఈ అంతరం తొలగించి శిక్షణ పొందిన అభ్యర్థులను తయారు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం 'మోడల్ కేరీర్ సెంటర్లను ప్రారంభించేందుకు చర్యలు చేపట్టింది. రాష్ట్రంలో హైదరాబాద్లో సహా కొన్ని జిల్లాలో ఈ సెంటర్లు ప్రారంభం అయ్యాయి. తాజాగా నిజామాబాద్ జిల్లాకు మోడల్ కేరీర్ సెంటర్ మంజూరు అయ్యింది. ఈ సెంటర్‌కు సంబంధించిగా గతంలోనే జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీనివాస్ ప్రతిపాదనలు పంపారు. సుమారు రెండేండ్ల తరువాత ఈ దస్త్రానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ ఎంసీసీ కేంద్రం పరిశ్రమలతో, ప్రయివేటు కంపెనీలతో అలాగే విద్యాసంస్థలు, విద్యార్థుల తల్లిదండ్రులతో సంప్రదింపులు చేయనున్నారు.



మోడల్ క్యారియర్ సెంటర్ (ఫైల్)

విద్యార్థులకు ఆసక్తి ఉన్న రంగాల్లో అవసరమైన శిక్షణ అందించనున్నారు. అదే సమయంలో ఉన్నత చదువుల్లో ఏ రంగం వైపు వెళ్తే ఉపాధి అవకాశాలు దక్కనున్నాయి? అలాగే ఆయా విద్యార్థి ఏ రంగంలో ఆసక్తిగా ఉన్నారో గుర్తించి అందుకు అవసరమైన శిక్షణ ఈ కేంద్రాల ద్వారా అందించనున్నారు. ఈ మోడల్ కేరీర్ సెంటర్లో ఓ మేనేజర్‌తో పాటు ఇద్దరు కౌన్సెలర్లు ఉండనున్నారు. ఇప్పటికే ఒక కౌన్సెలర్ నిజామాబాద్ కేంద్రానికి నియామకం అయ్యారు. జిల్లా ఉపాధి కార్యాలయ అధికారులు, కౌన్సెలర్లు జిల్లాలోని పరిశ్రమలు, ప్రయివేటు కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలను గుర్తిస్తారు. ఆ ఉద్యోగాలకు అనుగుణంగా నిరుద్యోగ యువతకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పిస్తారు. అలాగే ఉపాధి అన్వేషణలో యువతకు సరిపడా కేరీర్ను ఎంచుకోవడంలో సాయం చేస్తారు.

నిరుద్యోగ యువతకు ప్రయోజనం

ఉపాధి ఆశించేవారు(జాబ్ సీకర్స్) ఏయే రంగాల్లో ఆసక్తిగా ఉన్నారు? ఏ విధమైన ఉద్యోగాల్లో రాణిస్తారు అనేది ఈ కేంద్రాల్లో అంచనా వేయనున్నారు. ఒకవేళ అభ్యర్థుల్లో నైపుణ్యతకు సంబంధించి ఏమైనా లోపాలు ఉంటే అవసరమైన నైపుణ్య శిక్షణ అందజేయనున్నారు. నైపుణ్యలేమిని భర్తీ చేయడం ప్రధాన లక్ష్యం. ఆ తరువాత వీరి వివరాలను ఎన్సీఎస్ పోర్టల్లో నమోదు చేయనున్నారు. దీనివల్ల జాతీయస్థాయిలో ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఈ విద్యార్థులు శిక్షణ పొందిన కోర్సుల ఆధారంగా జాతీయస్థాయి నుంచి కంపెనీల నుంచి ఉద్యోగ ఆఫర్లు అందుకోనున్నారు. ఎన్సీఎస్ పోర్టల్లో నమోదు అనంతరం అభ్యర్థులకు సైకోమెట్రిక్ టెస్టు నిర్వహించనున్నారు. అభ్యర్థులు పూర్తిస్థాయిలో నైపుణ్యాలతో రాటుదేల్చిన తరువాత జాబ్ ఫెయిర్స్ నిర్వహించి ఆయా కంపెనీల్లో పరిశ్రమల్లో భర్తీ చేయనున్నారు. ఆయా సంస్థల్లో ఉద్యోగాలు పొందిన తరువాత కూడా నిరంతరం పర్యవేక్షణ చేపట్టడం ఈ సెంటర్ల ప్రధాన లక్ష్యం. ప్రస్తుతం నిజామాబాద్ జిల్లాకు మోకల్ కేరీర్ సెంటర్ మంజూరు అయినందున జిల్లాలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెద్దఎత్తున కలగనున్నాయి.

జిల్లా యువతకు ప్రయోజనం



నిజామాబాద్ జిల్లాకు మోడల్ కేరీర్ సెంటర్ మంజూరు అయ్యింది. మేము పంపిన ప్రతిపాదనలకు కేంద్రం ఆమోద ముద్ర వేసింది. మోడల్ కేరీర్ సెంటర్ మార్గదర్శకాలకు అనుగుణంగా కార్యాలయాన్ని అప్‌గ్రేడ్ చేయనున్నాం. ఉపాధి అవకాశాలను గుర్తించి యువతకు చేరువ చేసేందుకు కసరత్తు చేస్తున్నాం.

– శ్రీనివాస్. జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి

కాలనీ వాసులు రాస్తారోకో..

డాంబార్ ప్లాంట్ మూసివేత

నవతెలంగాణ-కామారెడ్డి టౌన్

డాంబార్ ప్లాంట్ ఏర్పాటుతో కాలనీ వాసులు ఇబ్బందులకు గురవుతారని, వెంటనే ప్లాంట్ ఏర్పాటును తొలగించాలని ప్లాంట్ ముందు రోడ్డుపై గంటపాటు ఆందోళన చేపట్టడంతో ప్లాంట్ నిర్వాహకుడు వెంటనే ప్లాంట్‌ను తొలగిస్తున్నట్టు రాతపూర్వకంగా రాసిచ్చాడు. ఈ ఘటన కామారెడ్డి జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు, జీఆర్ కాలనీ ఈఎస్ఆర్ గార్డెన్ వద్ద చోటుచేసుకుంది. హౌసింగ్ బోర్డు, జీఆర్ కాలనీ వాసులకు ఇబ్బంది కలిగేలా ఈఎస్ఆర్ గార్డెన్‌కు ఎదురుగా అమీన కన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో డాంబార్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి నిర్ణయించారు. బుధవారం ప్లాంట్‌ను మంత్రి ప్రశాంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించాలని భావించినా అనివార్య కారణాల వల్ల మంత్రి పర్యటన రద్దయింది. విషయం తెలుసుకున్న రెండు కాలనీల ప్రజలు పెద్ద ఎత్తున ప్లాంట్ వద్దకు చేరుకుని ప్రధాన రహదారిపై రహదారిని దిగ్బంధించి రాస్తారోకో చేపట్టారు. ప్లాంట్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు. దాంతో దిగివచ్చిన ప్లాంట్ నిర్వాహకుడు ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం లేదని, ఆ స్థలాన్ని పార్కింగ్ కోసం వాడుకుంటామని రాతపూర్వకంగా రాసి స్టాంప్ వేసి సంతకం చేసి ఇవ్వడంతో వివాదం సద్దుమణిగింది. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ.. జనావాసాల మధ్య ప్లాంట్ ఏర్పాటు చేయడం వల్ల పొల్యూషన్ సమస్య ఏర్పడుతుందని, డాంబార్ వాసనతో పిల్లలు, పెద్దలు అనారోగ్యంతో ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. ప్లాంట్ ఏర్పాటు చేయవద్దని మున్సిపల్ అధికారులకు కూడా ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. కాలనీ వాసుల ధర్నాతో ప్లాంట్ యాజమాన్యం దిగివచ్చిందని తెలిపారు.



ప్లాంట్ మూసివేయాలని రాస్తారోకో చేస్తున్న కాలనీవాసులు

ఎడపల్లి రైల్వేస్టేషన్ ప్రారంభించాలని ఆర్డీఓకు వినతి

నవతెలంగాణ-బోధన్

మూతపడిన ఎడపల్లి రైల్వేస్టేషన్‌ను పున్షప్రారంభించాలని కోరుతూ బుధవారం అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం నాయకులు బోధన్ ఆర్డీఓ రాజేశ్వర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైల్వే స్టేషన్లను పున్షప్రారంభించాలని కోరారు. ఎడపల్లి, శక్కర్‌నగర్ రైల్వేస్టేషన్‌లు శిథిలావస్థకు చేరాయని అన్నారు. ఈ రెండు స్టేషన్లో సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. నిజామాబాద్ నుంచి మార్గమధ్యలో ఉన్న ఎడపల్లి రైల్వేస్టేషన్ మూతవేయటంతో మండల ప్రజలకు, వ్యాపారస్తులకు ఇబ్బందులు అవుతున్నాయని అన్నారు. ఇప్పటికైనా రైల్వే అధికారులు ప్రయాణికుల అవసరాలను గుర్తించి తక్షణమే ఎడపల్లి శక్కర్‌నగర్ రైల్వే స్టేషన్లను పున్షప్రారంభించాలని కోరారు. కార్యక్రమంలో బోధన్ డివిజన్ కార్యదర్శి షేక్ నసీర్, డివిజన్ నాయకులు శ్రీపతి మల్లేష్, కె.సుదర్శన్, కె.రవి, డివిజన్ నాయకులు హనుమాండ్లు, సిద్ధ పోశెట్టి, రెంజల్ చిన్న పోశెట్టి, గంగాధర్, వైద్యనాథ్ పాల్గొన్నారు.

9న మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-ఎడపల్లి

ఎడపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఈనెల 9వ తేదీన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో గోపాలకృష్ణ తెలిపారు. మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కే శ్రీనివాస్ అధ్యక్షతన ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని ఆయన పేర్కొన్నారు. సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీ వైస్‌చైర్‌పర్సన్‌తో పాటు మండల, డివిజన్, జిల్లాస్థాయి సంబంధిత వివిధ శాఖల అధికారులు సమావేశానికి తప్పకుండా హాజరుకావాలని ఆయన కోరారు. వచ్చేముందు సంబంధిత అధికారులు ప్రగతి నివేదికలను తమ వెంట తీసుకురావాల్సి ఉంటుందని తెలిపారు.

జాతీయ ఆర్ట్స్ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు అభినందన



విద్యార్థులను అభినందిస్తున్న డీఈవో

నవతెలంగాణ-దోమకొండ

జాతీయ ఆర్ట్స్ పోటీలలో దోమకొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలకు చెందిన 14 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఆర్ట్స్, డ్రాయింగ్ పోటీలకు ఎంపికవడంతో డీఈఓ రాజు ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ మెడల్స్‌ను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయి ఆర్ట్స్, డ్రాయింగ్ వివిధ రకాల పోటీలలో 16 మంది విద్యార్థులు వివిధ రకాల పథకాల మెడల్స్ సాధించారని, ఈ నెల 11వ తేదీన ముంబయిలో జాతీయ స్థాయిలో ఆర్ట్స్ డ్రాయింగ్ పోటీలు నిర్వహిస్తారని, రంగొత్సవ్ సెలబ్రేషన్ ఆర్గనైజేషన్ ఆర్ట్ డ్రాయింగ్ పోటీలలో డ్రాయింగ్, కలరింగ్, హైడ్ రైటింగ్, కార్టూన్ మేకింగ్, టాటూస్, కోలాజ్ వర్క్, గ్రీటింగ్ కార్డ్, ఫింగర్ తంబ్ డ్రాయింగ్, స్కెచ్ డ్రాయింగ్ మొదలగు విభాగాలలో రాష్ట్ర పోటీలు నిర్వహించారు. దోమకొండ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జాతీయ పోటీలు పతకాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బోధన్‌ను జిల్లా కేంద్రంగా ప్రకటించాలి

- 17వ రోజుకు చేరుకున్న నిరాహార దీక్షలు

నవతెలంగాణ-బోధన్

బోధన్ జిల్లా సాధనలో భాగంగా న్యాయవాదులు చేపట్టిన నిరాహార దీక్షలు బుధవారానికి 17వ రోజుకు చేరుకున్నాయి. బోధన్ పట్టణంలోని కోర్టు పక్కన న్యాయవాదులు రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు. బోధన్‌ను జిల్లా కేంద్రంగా ప్రకటన చేయాలన్నారు. బోధన్‌కు మంచి పేరు ప్రఖ్యాతలు ఉండడమే కాకుండా వ్యాపార రంగాలతో పాటు విద్య రంగంలో బోధన్ ముందంజలో ఉందన్నారు. బోధన్ చుట్టుపక్కల మండలాలే కాకుండా మహారాష్ట్ర నుంచి సైతం బోధన్ పట్టణానికి వ్యాపారం చేసుకోవడానికి వస్తుంటారని న్యాయవాదులు తెలిపారు. బోధన్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కెప్టెన్ కరుణాకర్‌రెడ్డి న్యాయవాదులు చేపట్టిన బోధన్ జిల్లా సాధనలో భాగంగా ఆయన దీక్ష శిబిరాన్ని సందర్శించి మద్దతు పలికారు. న్యాయవాదులు చేస్తున్న రిలే నిరాహార దీక్ష న్యాయమైందన్నారు. బోధన్ జిల్లా కేంద్రంగా మారితే కోటగిరి, వర్ని, రుద్రూర్, ఎడపల్లి, రెంజల్, బోధన్, సాలూరా మండలంతో పాటు జుక్కల్ బాన్సువాడ నియోజకవర్గ వర్గాలు సైతం బోధన్ పరిధిలోకి వస్తాయని అన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మున్సిపల్ కార్పొరేటర్ ఫాయాజొద్దిన్, బుడ్డ పోశెట్టి, రవి, భాస్కర్‌రాజ్, రాజశేఖర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ సమావేశం

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని మర్కట్ కమిటీ కార్యాలయంలో బుధవారం చైర్మెన్ పుల్గం సాయిరెడ్డి అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్ చైర్మెన్ వడ్ల రాజేందర్, పాలకవర్గసభ్యులు కార్యదర్శి యస్.గంగు, సూపర్‌వైజర్ లక్ష్మీ నర్సయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

వన్యప్రాణుల వేటగాడు అరెస్టు

- వివరాలు వెల్లడించిన డీఎస్పీ శ్రీనివాసులు

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని మోతె గ్రామపంచాయతీ పరిధిలోని బట్టిపగడ్డ తాండలో వన్యప్రాణుల వేటగాడు కొర్ర రవిని అదుపులోకి తీసుకున్నట్టు డీఎస్పీ శ్రీనివాసులు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. బుధవారం ఉదయం 07 గంటల సమయంలో కొండ గొర్రెను వేటాడినట్టు పోలీసులకు సమాచారం రాగా.. హుటాహుటిన సిబ్బంది అక్కడికి చేరుకొని బట్టిపగడ్డ తండాకు చెందిన కొర్ర రవిని పట్టుకుని అతని వద్ద నుంచి గాయపడిన కొండ గొర్రె, ఒక పాత్రలో వండిన కొండ గొర్రె మాంసం, మూడు కత్తులు, ఒక త్రాసు, అరకిలో బాటు, రెండు ఛార్జింగ్ లైట్స్ గుర్తించారు. దీంతో ఎల్లారెడ్డి సీఐ, ఎస్ఐలు అక్కడికి చేరుకుని కొర్ర రవిని అదుపులోకి తీసుకొని విచారించారు. 'అప్పుడప్పుడు అడవిలో వేటకు వెళ్లి అటవీ జంతువులను వేటాడి చంపి తినే వాడిని. జంతువులను వేటాడడం కోసం ఇనుప వలను ఉపయోగించి అందులో చిక్కిన అటవీ జంతువులను కూర వండి తినేవాడిని.. అందులో భాగంగా మంగళవారం రాత్రి సమయంలో పెట్టిన ఇనుప వలలో ఏమైనా అడవి జంతు వులు పడ్డాయే మోనని వెళ్లి చూడగా మూడు కొండ గొర్రెలు అందులో చిక్కుకొని ఉన్నాయి. వాటిని వలనుంచి తీస్తున్న క్రమంలో అందులోంచి ఒక పెద్ద కొండ గొర్రె వలలోంచి తప్పించుకుపారిపోయింది. మిగిలిగా రెండింటిని తన ఇంటికి తీసుకువచ్చి అందులో ఒకదాన్ని ఇంటి వద్ద కూర వండాడు. ఇంకోదాన్ని మరుసటి రోజు కోసి ఎక్కడైనా దూరంగా వెళ్లి తన వద్ద అమ్ముదామని ఇంటివద్దనే ఉంచి'నట్టు ఒప్పుకున్నాడు. దీంతో పోలీసులు కొండ గొర్రె, పాత్ర లో గల వండిన మాంసాన్ని, మూడు కత్తులు, రెండు బ్యాటరి లైట్‌లు, తక్కెడ, కిలో బాటును, కొర్ర రవితో పాటు లింగంపేట్ పోలీస్ స్టేషన్‌కు తరలించి తదుపరి చర్యకై ఫారెస్ట్ అధికారులకు అప్పజెప్పారు. సమావేశంలో ఎల్లారెడ్డి సీఐ శ్రీనివాస్, అటవీ శాఖ రేంజ్ అధికారి ఓంకార్, లింగంపేట్ ఎస్ఐ శంకర్, ఎర్ర పహాడ్ అటవీశాఖ సెక్షన్ అధికారి భీమ్‌రెడ్డి, బీట్ ఆఫీసర్లు లింగం, శారదా, పోలీసులు హెడ్ కానిస్టేబుల్ రంగారావు, రాజ్ కుమార్, రాజేష్ అధికారులున్నారు.



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ

నిధులను సక్రమంగా వినియోగించుకోవాలి

- డీఎల్పీఓ సుధాకర్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

నిధులను సక్రమంగా వినియోగించుకోవాలని డీఎల్పీఓ సుధాకర్ అన్నారు. ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో డీఎల్పీఓ సుధాకర్ అధ్యక్షతన 15 వ ఆర్థిక సంఘం నిధులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 15వ ఆర్థిక సంఘం నిధులు 2022-2023 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం నుంచి విడుదల నిధులను ఏ విధంగా వినియోగించాలనే దానిపై సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా గత సంవత్సరం హరితహారం కింద నాటిన మొక్కలకు సంరక్షించుటకు గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా మొక్కలకు నీరు పోయుటకు, క్రీడా ప్రాంగణాలు త్వరితగతిన పూర్తి చేయాలని, అదేవిధంగా ఈ సంవత్సరంలో నర్సరీలు ప్రతి గ్రామపంచాయతీలో మంచి మొక్కలు పెంచాలని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.



మహిళ ప్రజాప్రతినిధుల స్థానంలో హాజరైన భర్తలు

మహిళ ప్రజాప్రతినిధుల స్థానంలో భర్తలు..

మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు రిజర్వేషన్లు కల్పించినా ఆచరణలో మాత్రం కనపడటం లేదు. బుధవారం ఎల్లారెడ్డి ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి మహిళ ప్రజా ప్రతినిధుల స్థానంలో పురుషులు హాజరయ్యారు. ఉన్నిత అధికారులు డీఎల్పీఓ, ఎంపీడీఓ సమక్షంలోనే సమావేశంలో పాల్గొన్నారు. దీనిని బట్టి చూస్తే వారి పెత్తనం గ్రామాల్లో ఎంత ఉందో అర్థమవుతోంది. మహిళ ప్రజాప్రతినిధుల స్థానంలో వారి భర్తలు హాజరవ్వడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు

నవతెలంగాణ-కామారెడ్డిటౌన్

కామారెడ్డి జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా సంక్షేమ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన 214వ లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రెనీ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ హాజరై మాట్లాడారు. అందుల కోసం లూయిస్ బ్రెయిలీ లిపిని కనుగొనడం నేడు వారిని స్మరించుకోవడం చాలా ఆనందదాయకమన్నారు. జిల్లా సంక్షేమ అధికారి రమ్య మాట్లాడుతూ.. దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం తరుపున తీసుకువచ్చిన పథకాలు జిల్లాలో పగడ్బందీగా అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో నేషనల్ ఫెడరేషన్ అఫ్ ది బ్లైండ్ ప్రెసిడెంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ హరిసింగ్, పీడీ మెప్మా శ్రీధర్‌రెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు భరత్, పాషా, ఎఫ్ఆర్ఓ నరేష్, జిల్లా దివ్యాంగుల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ట్రెనీ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్

ఈవీఎం గోదాం పరిశీలించిన జిల్లా కలెక్టర్

కామారెడ్డి కలెక్టరేట్ సమీపంలో ఉన్న ఈవీఎం గోదాంలను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ బుధవారం పరిశీలించారు. రికార్డులను పరిశీలించారు.

ఈవీఎం ప్యాడ్లు ఉన్న గదులను తాళాలను పరిశీలిం చారు. పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్నికల పర్యవేక్షకుడు సాయిభుజంగరావు, అధికారులు పాల్గొన్నారు.

అర్సపల్లి ఆర్వోబీ నిర్మాణానికి రూ.137.50 కోట్లు మంజూరు

- అందులో కేంద్ర వాటా రూ.127.50 కోట్లు
- ఎంపీ అర్వింద్

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

మన్మాడ్ సికింద్రాబాద్ రైల్వే లైన్ మధ్య ఎల్‌సీ నెం.191 అర్సపల్లి వద్ద నాలుగు లేన్ల ఆర్వోబీ నిర్మాణానికి రూ.137.50 కోట్ల మంజూరుకు తెలంగాణ ప్రభుత్వం పరిపాలన అనుమతులు మంజూరు చేసిందని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ఎంపీ అర్వింద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆర్వోబీ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లుగా కాలయాపన చేస్తుందని, తాను గత రెండు సంవత్సరాలుగా చేస్తున్న వరుస విజ్ఞప్తుల పట్ల కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి రూ.127.50 కోట్లు మంజూరు చేసిందని, అందుకు కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అర్సపల్లి వద్ద 4 లేన్ల ఆర్వోబీ నిర్మాణానికి సంబంధించి రైల్వే పనులకు 12 కోట్లు, అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి 115.50 కోట్లు మొత్తముగా 127.50 కోట్ల నిధులు కేంద్ర ప్రభుత్వానివేనని వివరించారు. అప్రోచ్‌లు, బ్రిడ్జి నిర్మాణం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా చేపట్టాలని, నిధులు మాత్రం కేంద్ర రవాణా జాతీయ రహదారుల శాఖ నుంచి విడుదలవుతాయని ఎంపీ అర్వింద్ పేర్కొన్నారు. ఈ ఆర్వోబీ నిర్మాణంలో భూసేకరణ, ఇతర పనులకు మాత్రం రాష్ట్ర ప్రభుత్వం 10 కోట్ల నిధులు మంజూరు చేయాలని పేర్కొన్నారు. ఇకనైనా మంత్రి ప్రశాంత్ రెడ్డి స్పందించి భూసేకరణను త్వరితగతిన పూర్తి చేసి ఆర్వోబీ నిర్మాణానికి సహకరించాలని తెలిపారు.

పారదర్శకత పేరుతో ఉపాధి హామీని నీరుగార్చే యత్నం

నవతెలంగాణ-బోధన్

కేంద్ర ప్రభుత్వం పారదర్శకత పేరుతో ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తుందని సీపీఐ పార్టీ బోధన్ నియోజకవర్గ ఇంచార్జి షేక్ బాబు అన్నారు. బుధవారం పెంటాఖుర్దు గ్రామంలో ఉపాధిహామీ కూలీల సమస్యలపై ఆయన నిరసన చేపట్టి మాట్లాడారు. గత పదిహేను సంవత్సరాల నుంచి కూలిపని చేస్తున్న 350 మంది ఉపాధిహామీ కూలీలకు కనీసం గిట్టుబాటు కూలీ రావడం లేదని అన్నారు. రెండు వందల రోజులు కూలిపనితో పాటు 350 వేతనం ఇవ్వాలని, వ్యవసాయ పనులకు అనుసంధానం చేయాలని, అలాగే ప్రథమ చికిత్స కిట్లు పరికరాలు ఇప్పించాలని, శ్రమదోపిడీ లేకుండా చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చి రద్దు చేయాలన్న ఆలోచనతో పారదర్శకత పేరుతో కూలిపనిని డిజిటల్ విధానం అమలు చేయాలని ప్రయత్నించడం సిగ్గుచేటన్నారు. వేలిముద్రలే సరిగా రాని పరిస్థితులలో ఫోన్ సిగ్నల్ సౌకర్యాలు ఉండవని, కూలీల కడుపు నిండని షరతులను రద్దు చేసి పాత పని విధానం కల్పించి వారానికి సక్రమంగా వేతనాలు ఇప్పించాలన్నారు. అర్హులైన వారికి జాబ్ కార్డులు అందించి 3నెలల పాత బకాయిలు ఇప్పించాలని, లేనియెడల మండల పరిధిలో ఉపాధి కూలీలతో మండల కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు జయమ్మ రాములు, రఫత్ బేగ్ ఉన్నారు.

ఎమ్మెల్సీ కవితకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



ఎమ్మెల్సీకి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

నవతెలంగాణ-బోధన్

నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను బుధవారం హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో బోధన్ బీఆర్ఎస్ నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. డీసీసీబీ డైరెక్టర్ గిర్దావర్ గంగారెడ్డి, బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వి.ఆర్.దేశాయ్, బోధన్ మండల రైతుబంధు మాజీ కోఆర్డినేటర్ బుద్దె రాజేశ్వర్, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పుదోట రవి కిరణ్, బోధన్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోగినేని నరేంద్రబాబు (నరసన్న), బోధన్ మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిర్ప సుదర్శన్, భవానిపేట్ సర్పంచ్ పల్లెంపాటి కృష్ణప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

మోకన్‌పల్లి సొసైటీని యధావిధిగా ఏర్పాటు చేయాలని వినతి



నవతెలంగాణ-నవీపేట్

మండలంలోని మోకన్‌పల్లి సహకార సంఘాన్ని బినోల సహకార సంఘం నుండి తీసివేసి గతంలో లాగా యధావిధిగా కొనసాగించాలని బినోల సొసైటీ చైర్మన్ మగ్గరి హన్మాన్లు బుధవారం ఎమ్మెల్సీ కవితకు విన్నవించారు. 2005లో మోకన్ పల్లి సహకార సంఘం నష్టాల్లో ఉందని ప్రభుత్వ ఆదేశాల మేరకు బినోల సహకార సంఘంలో కలిపారని తెలిపారు. కానీ రైతులకు 20 కిలోమీటర్ల దూరం కావడంతో రైతులు వినియోగించుకోలేకపోతున్నారన్నారు. యధావిధిగా మోకన్ పల్లి సహకార సంఘాన్ని కొనసాగించాలని తెలిపారు.

అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నిజామాబాద్

మొక్కలకు నీరుపోసిన డీపీవో

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని చిన్నపూర్ నుంచి రాంచంద్రపల్లి గ్రామాల శివారులో గల 63వ జాతీయ రహదారిపై రోడ్డుకు ఇరువైపులా ఉన్న మొక్కలను డీపీవో జయసుధ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మొక్కలకు నీరు పోశారు. ప్రతి మొక్కను సంరక్షించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.



అభివృద్ధే బీఆర్ఎస్ పార్టీ లక్ష్యం

- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి
- ఘన స్వాగతం పలికిన ముప్కాల్ గ్రామస్తులు
- సెంట్రల్ లైటింగ్, డివైడర్, రోడ్డు వెడల్పు పనులకు శ్రీకారం
- పేదింటి అడపడుచులకు అండగా కేసీఆర్ ప్రభుత్వం

నవతెలంగాణ-భీంగల్/ముప్కాల్/మెండోర

పేదింటి ఆడపిల్లల పెండ్లి కుటుంబానికి భారం కాకుండా అండగా ఉండేందుకు సీఎం కేసీఆర్ బృహత్తర ఆలోచనతో కల్యాణలక్ష్మీ అందిస్తున్నారని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. పట్టణంలోని పలువురికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్దిదారులకు చెక్కులను బుధవారం మెరిడియన్ ఫంక్షన్‌హల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పుట్టిన బిడ్డకు ఆరునెలల వరకు తల్లిపాలు అందేందుకు న్యూట్రిషన్ సెంటర్‌లతోపాటు పౌడర్‌ను అందించే కార్యక్రమం కూడ త్వరలోనే చేపట్టనున్నామని తెలిపారు.

సికింద్రాపూర్‌లో 10 వేల మెట్రిక్ టన్ను గోడౌన్ ప్రారంబించిన మంత్రి

మండలంలోని సికింద్రాపూర్ గ్రామంలో 7 కోట్ల నిధులతో నిర్మించిన 10 వేల మెట్రిక్ టన్నుల గోడౌన్‌ను మంత్రి ప్రారంబించారు. అలాగే మండలంలోని చేంగల్ గ్రామంలో వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపం , 20 లక్షలతో చేపట్టే హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో జెడ్పీటసీ చౌట్‌పల్లి రవి, యంపిపి ఆర్మూర్ మహేష్,మున్సిపల్ చైర్మన్ కన్నె ప్రేమలతసురెందర్, ఏయంసీ చైర్మన్ గుణ్‌వీర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొనకంటి నర్సయ్య, పట్టణ అధ్యక్షుడు మల్లెల లక్ష్మణ్, సర్పంచ్‌లు బండారి సంధ్యగంగాధర్, గంగరెడ్డి మరియు రైతుబంధక్షుడు శర్మనాయక్ మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

ముప్కాల్: మండల కేంద్రంలో రూ.5 కోట్లతో సెంట్రల్ లైటింగ్, డివైడర్, రోడ్డు వెడల్పు పనులకు బుధవారం నియోజకవర్గ ఎమ్మెల్యే, రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. ముందుగా మంత్రికి మహిళలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు డప్పు వాయిద్యాలతో స్వాగతం పలికారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మండల కేంద్రాలను అభివృద్ధి పరిచేలా సీఎం కేసీఆర్ పెద్ద మొత్తంలో నిధులను మంజూరు చేశారని అన్నారు. అందులో భాగంగానే మండల కేంద్రానికి రూ.5 కోట్ల రూపాయలు విడుదల చేశారని తెలిపారు. బాల్కొండ నియోజకవర్గంలో రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగ్, డివైడర్ పనులు పూర్తయినట్లు చెప్పారు. కమ్మర్‌పల్లి, ఏర్గట్ల మండలాల్లో పనులు కొనసాగుతున్నట్లు తెలిపారు. బాల్కొండ మండల కేంద్రంలో పాండురంగ ఫంక్షన్ హాల్లో ప్రముఖ పారిశ్రామిక వేత్త ఏనుగు దయనంద్ రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా లో ఎంపిక చేసిన పాఠశాలల విద్యార్థులకు స్పోర్ట్స్, డ్రెస్ మెటీరియల్స్‌ను మంత్రి అందజేశారు. కార్యక్రమంలో ముప్కాల్, బాల్కొండ పార్టీ మండలాల అధ్యక్షులు బద్దం ప్రవీణ్ రెడ్డి, ముస్కు భూమేశ్వర్ రెడ్డు, ఎంపీపీలు సామ పద్మ వెంకట్ రెడ్డి, లావణ్య లింగాగౌడ్, జడ్పీటీసీ సభ్యులు బద్దం నర్సవ్వ నర్సారెడ్డి, వైస్ ఎంపీపీ ఆకుల చిన్న రాజన్న, శ్రీకాంత్ యాదవ్, జిల్లా విద్యాధికారి దుర్గాప్రసాద్, పారిశ్రామిక వేత్త ఏనుగు దాయనంద్ రెడ్డి, బాల్కొండ, ముప్కాల్ తహశీల్దార్లు, ఎంపీడీవోలు, కో ఆప్షన్ సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



భీంగల్: కల్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి



ముప్కాల్: మాట్లాడుతున్న మంత్రి వేముల

మెండోర : మండలంలోని పోచంపాడ్ గ్రామంలో రోడ్లు భావనాలు గహ నిర్మాణ శాసనసభ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి మండల ప్రజాప్రతినిధులు శాలువలు కప్పి పుష్ప గుచ్చాలతో ఘనంగా ఆహ్వానం పలికారు. పోచంపాడ్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రైమరి పాఠశాలలలో మూడు కోట్ల 32 లక్షల నిధులతో ఆదనపు గదులు, ప్రహరీ గోడ నిర్మాణానికి, ఇతర మౌలిక వసతుల నిర్మాణానికి భూమి పూజలు నిర్వహించి శంకుస్థాపన చేశారు. గ్రామంలో పాఠశాలలు అభివద్ధికి 3 కోట్ల 32 లక్షల నిధులు మంజూరు చేసిన మంత్రికి గ్రామస్తులు కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, బీఆర్ఎస్ అధ్యక్షులు డిసిసిబి డైరెక్టర్ నాగంపేట్.శేఖర్ రెడ్డి, ఎంపీపీ బురుకల సుకన్య కమలాకర్, జడ్పీటీసీ తలారి గంగాధర్, సావెల్ సొసైటీ చైర్మన్ మచ్చర్ల.రాజరెడ్డి , వేల్పూర్ ఏఎంసి చైర్మన్ బొల్లపల్లి అరుణ నవీన్ గౌడ్, సర్పంచ్ మిస్బోద్దీన్, ఉప సర్పంచ్ సంపంగి సతీష్, తదితరులు పాల్గొన్నారు.



మెండోర: అదనపు గదుల నిర్మాణానికి భూమిపూజ చేసిన మంత్రి

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పత్రికలు పనిచేయాలి

- సీనియర్ సివిల్ జడ్జి నసీం సుల్తానా



నవతెలంగాణ-ఆర్మూర్

పత్రికలు ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజల సంక్షేమం కోసం పని చేయాలని పట్టణ సీనియర్ సివిల్ జడ్జి నసీం సుల్తానా, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గంట విప్లవ కిరణ్ అన్నారు. బుధవారం పట్టణ కోర్టు చాంబర్‌లో నవతెలంగాణ క్యాలెండర్ ను ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రజల సమస్యలపై నవతెలంగాణ చేస్తున్న కషి అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు కొండి పవన్ ,బుట్టి మధు, కోనేరు, డివిజన్ ఇంచార్జ్ కే గోపి, ఆర్ సి ఇంచార్జ్ సొక్కుల తిరుపతి, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

బాలల సైన్స్ ఫిక్షన్ కథల పోటీల్లో తడపాకల్ విద్యార్థినికి రాష్ట్రస్థాయి బహుమతి

నవతెలంగాణ-ఏర్గట్ల



పత్తిపాక ఫౌండేషన్, గరిపెల్లి ట్రస్ట్ వారు సంయుక్తంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి బాలల సైన్స్ ఫిక్షన్ కథల పోటీల్లో తడపాకల్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎస్.కె సమీనాకు బహుమతి లభించింది.ఈ సందర్భంగా తెలుగు పండితులు ప్రవీణ్ శర్మ మాట్లాడుతూ... సైన్స్ రంగంలో సజనాత్మకతను జోడిస్తూ రాబోయే తరంలో ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రయోగాలు ఉండాలని ఉద్దేశ్యంతో, ఈ సైన్స్ ఫిక్షన్ కథల పోటీలను రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తున్నారన్నారు. ఇందులో సుమారు 40 పైగా కథలు వచ్చాయని, ఉత్తమంగా ఐదు కథలను తీసుకొనగా అందులో సమీనా రాసిన సైన్స్ మార్పు అనే కథకు బహుమతి వచ్చిందని తెలిపారు. బహుమతులను త్వరలోనే ఫౌండేషన్ వారు అందజేస్తారని అన్నారు. విద్యార్థినిని ప్రధానోపాధ్యాయులు రాములు ఉపాధ్యాయ బందం అభినందించారు.

రాష్ట్రస్థాయి కథల పోటీల్లో విజయ్ విద్యార్థులు



బహుమతులు పొందిన విద్యార్థులు

నవతెలంగాణ-ఆర్మూర్

బాల సాహిత్యంలో తొలి ప్రయత్నంగా బాల రచయితలకు పత్తిపాక ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో కథల పోటీలు నిర్వహించారు. రాష్ట్రంలో వివిధ జిల్లాల నుండి విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనగా పట్టణంలోని విజయ్ హైస్కూల్ 9వ తరగతి విద్యార్థిని మేఘన ప్రథమ బహుమతి, వజ్రకరన్ ద్వితీయ బహుమతి, ప్రత్యేక బహుమతుల విభాగంలో తరుణ్ నగదు బహుమతులు గెలుపొందారని కరస్పాండెంట్ ప్రభాదేవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయిలో బహుమతులు సాధించిన విద్యార్థులను పాఠశాల కార్యదర్శి డాక్టర్ అమతలత, కరస్పాండెంట్ వి ప్రభాదేవి, అకాడమిక్ డైరెక్టర్ టి .వసంత, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ పి సుజాత, ప్రిన్సిపాల్ విజేత అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

బాజిరెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు



బాజిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు, నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్

టీఎస్‌ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్‌రూరల్ ఎంఎల్‌ఎ బాజిరెడ్డి గోవర్ధన్‌ను పలువరు నాయకులు బుధవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఒకటో డివిజన్ కార్పొరేటర్ కొర్వ గంగాధర్, డివిజన్ పార్టీ అధ్యక్షులు కొర్వ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ నారాయణ, కోర్వ సాయికుమార్, ప్రవీణ్, వీడీసీ చైర్మన్, తదితరులు బాజిరెడ్డిని కలిశారు.

విద్యాశాఖ మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఆర్టీసీ చైర్మన్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ నూతన సంవత్సర సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట జక్రాన్ పల్లి ఎంపీపీ కుంచాల విమల రాజు, మైదం రాజన్న తదితరులున్నారు.



మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన బాజిరెడ్డి

ఘనంగా ఎంఎస్‌పీ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-నవీపేట్

మహాజన సోషలిస్ట్ పార్టీ పదవ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో బుధవారం కేక్ కట్ చేసి ఘనంగ నిర్వహించారు. ఈ సందర్భంగా బోధన్ నియోజకవర్గ కన్వీనర్ మానికోల్ల గంగాధర్ మాట్లాడుతూ మందకష్ణ మాదిగ ఎంఎస్‌పి పార్టీని స్థాపించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమంపై అహర్నిశలు పోరాడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో ఆకారం రమేష్, సాయికుమార్, నర్సయ్య, సాయన్న, బషీర్, సంతోష్, గంగాధర్, రవిచందర్, పద్మ తదితరులు పాల్గొన్నారు

బూత్‌కమిటీల ఎన్నిక

నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్

నిజామాబాద్ రూరల్ మండలంలో బూత్ కమిటీలను వంద మంది ఓటర్లకు ఒక ఇన్‌చార్జిని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం నిజామాబాద్ రూరల్ మండలం పార్టీ అధ్యక్షులు మీసాల మధుకర్ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేశారు. లింగి తాండ, ముత్తకుంట గ్రామశాఖ అధ్యక్షుల ఆధ్వర్యంలో బూత్ కమిటీలను వేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బానోత్ అనూష ప్రేమ్ నాయక్, జెడ్పీటీసీ బొల్లెంక సుమలత గోపాల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గుండారం గంగాధర్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోత్ గోపాల్ నాయక్, సొసైటీ చైర్మన్ శ్రీధర్, సర్పంచులు సాయిలు, జలంధర్ గౌడ్, బూత్ కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని తెలిపారు. గ్రామ శాఖ అధ్యక్షులు నర్ర సాయిలు, పార్టీ సీనియర్ నాయకులు సాయిలు, ఉప సర్పంచ్ రాములు, మంగ్య నాయక్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వ్యర్థాలు వేస్తే వెయ్యి జరిమానా

హోటల్ యజమానులకు నోటీసులు అందజేత

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండల కేంద్రంలోని నడ్పల్లి మేజర్ గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న హెూటల్ ముందు చెత్త, వ్యర్థ పదార్థాలు, ప్లాస్టిక్ పడేస్తే వెయ్యి రూపాయల జరిమానా విధిస్తామని మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి కిషన్ రావు అన్నారు. బుధవారం నిజామాబాద్ డీఎల్‌పీఓ, గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి హెూటల్ యజమానులకు నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యర్థపదార్థాలు రోడ్లపై పడేయవద్దని, ప్రతి హెూటల్ వద్ద చెత్త కోసం ఒక డబ్బా ఉంచి అందులో వేయాలని తెలిపారు. నిబంధనలు పాటించని వారికి జరిమానాతోపాటు చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. అయన వెంట జీపీ సిబ్బంది ఉన్నారు.



నోటీసులు అందిస్తున్న జీపీకార్యదర్శి

కంటి వెలుగు విజయవంతం చేయాలి

- ఎంపీపీ మస్త ప్రభాకర్



మాట్లాడుతున్న ఎంపీపీ ప్రభాకర్

నవతెలంగాణ-మాక్లూర్

ఈనెల 18న ప్రారంభం కానున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది, అధికారులు విజయవంతం చేయాలని ఎంపీపీ మస్త ప్రభాకర్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ మస్త ప్రభాకర్ పాల్గొని మాట్లాడారు. కంటికి సంబంధించిన వ్యాధులకు చికిత్సలు, కంటి అద్దాలు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని వివరించారు. గ్రామాల్లోని ప్రతి ఒక్కరికి చికిత్సలు చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో క్రాంతి, వైద్యురాలు సరిత, సిహెచ్‌ఓ ఆనంద్, సూపర్వైజర్ సుధాకర్, దేవపాలం, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా మంగళవారం డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఏడుగురిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదైనట్లు ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్ తెలిపారు. పట్టుబడిన ఏడుగురిపై కేసు నమోదు చేసుకొని 14 మందికి బుధవారం నగరంలోని జిల్లా టిటిఐ కౌన్సిలింగ్ సెంటర్లో కౌన్సెలింగ్ నిర్వహించారు.

రాజకీయాలకు దేవుళ్లను వాడుకోవడం సరికాదు

- సీసీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు

నవతెలంగాణ-కంఠేశ్వర్

బీజేపీ రాజకీయ ప్రయోజనాలకు దేవుళ్లను వాడుకోవడం సరైందికాదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో రాజకీయ ప్రయోజనం సాధించు కోవడంకోసం ప్రజల్లో మత విద్వేషాలను రెచ్చగొట్టడానికి దేవుళ్ళను ఒక సాధనంగా ఉపయో గించుకొని ప్రజల్లో వ్యక్తిగత అభిప్రాయాలను కాలరాసే పద్ధతుల్లో ప్రహరిస్తున్నారని అన్నారు. అందులో భాగంగానే కోటగిరి మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే మల్లికార్జున్ అనే తెలుగు ఉపాధ్యాయుడిపై. గతంలో వినాయక చవితి సందర్భంగా చందా ఇవ్వలేదనే కక్షతో ఆయనపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. విద్యార్థులపైనా రుద్దుతున్నాడనే పేరుతో వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్, బీజేపీ వ్యక్తులు ఆయనపై దాడి చేస్తూ బహి రంగంగా క్షమాపణ చెప్పించి ఆయన మనోభావాలను దెబ్బతీయటం సరైంది కాదని అన్నారు. పోలీసులు, విద్యాశాఖ అధికారుల సమక్షంలో ఇంత జరుగుతున్నా శాస్త్రీయ విద్యా విధానాన్ని ప్రోత్సహించాల్సిన అధికారులే విద్యార్థులను అజ్ఞానంలో ఉంచడానికి ప్రయత్నించటం సరైంది కాదని తెలిపారు. ఈ పద్ధతుల్లో దాడిచేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఎవరి విశ్వాసాలు వారివిఅని, ఇంకొకరిపైన తమ విశ్వాసాలను రుద్దటం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు వంటిదని ఆయన తెలిపారు. దాడిచేసిన వ్యక్తులపైన అధికారులు, పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఉపాధ్యాయునికి తగిన రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పెద్ది వెంకట రాములు, నూర్జహాన్, శంకర్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు గంగాధర్, నన్నేసాబ్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రమేష్‌బాబు

ఐఎన్‌టీఎస్‌ఓ ఒలింపియాడ్ పరీక్షలో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-కంఠేశ్వర్

జాతీయ స్థాయిలో జరిగిన ఇండియన్ నేషనల్ టాలెంట్ సర్చ్ ఒలింపియాడ్ ఎగ్జాం లో నిజామాబాద్ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచారని పాఠశాల ప్రిన్సిపాల్ ప్రవీణ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పాఠశాల నుండి 200 మంది విద్యార్థులు ఈ ఒలింపియాడ్ ఎగ్జామ్ కి హాజరుకాగా 172 మంది లెవెల్ 2కి అర్హత సాధించారని పేర్కొన్నారు. విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించారు. కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాలల డిజీఎం లక్ష్మణ్ రావు, ఆర్‌ఐ రాజు, కోఆర్డనేటర్ నరేందర్,డీన్ వెంకటేష్, సీ బ్యాచ్ ఇంఛార్జి రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పరీక్షలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు

అంధుల అక్షర ప్రదాత లూయిస్ బ్రెయిలీ

- ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్‌స్ట్రక్షన్, దివ్యాంగుల పాఠశాలలో జిల్లా మహిళ, శిశు, వికలాంగుల వయోవృద్ధుల శాఖ స్నేహ సొసైటీ ఫర్ రూరల్ కన్‌స్ట్రక్షన్, జిల్లా అంధ ఉద్యోగుల ప్రభుత్వ సంఘం, అంధ నిరుద్యోగుల సంఘం నిజామాబాద్ వారి ఆధ్వర్యంలో లూయిస్ బ్రెయిలీ (అంధుల అక్షర ప్రదాత) 214వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దాదన్నగారి విఠల్‌రావు హాజ రయ్యారు. లూయిస్ బ్రెయిలీ చిత్రపటంవద్ద జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలువేసి కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. లూయిస్ బ్రెయిలీ చిన్న వయసులోనే చూపును కోల్పోయినా ఆత్మస్థైర్యంతో అంధులు సులువుగా చదువు కొనేందుకు బ్రెయిలీ లిపిని కనుగొన్నాడని తెలిపారు. ఆయన అంధుల అక్షర ప్రదాత లూయిస్ బ్రెయిలీ అని కొనియడారు. తెలంగాణ ప్రభుత్వం ద్వారా అంధులకు 3016 రూపాయల పింఛన్, ఇతర ఉద్యోగ సౌకర్యాలు కుండా కల్పిస్తుందని అన్నారు. గౌరవ అతిథి జిల్లా సంక్షేమ అధికారి సుధా రాణి హాజరై మాట్లాడారు. అంధులకు త్వరలోనే బ్యాక్‌లాగ్ పోస్టులను పూర్తిచేస్తామని చెప్పారు. కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరాలని కోరారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న ఐదుగురు ఆంధ ఉద్యోగులను ఈ సందర్భంగా సన్మానించారు. ఈ సందర్భంగా బ్రెయిలీ లిపిలో ముద్రించిన క్యాలెండర్‌ను ముఖ్య అతిథి ఆవిష్క రించారు. ఈ సందర్భంగా దాదన్న గారివిఠల్ రావు, సుధారాణిని, సిద్దయ్య, జ్యోతి, సాయన్న ఇందిర, రాజేందర్, రాజన్న, రాంచందర్, ఇలియజ్ ఉద్దీన్, రాజశేఖర్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో భాగంగా డీఆర్‌సీలో ఉన్న లూయిస్ బ్రెయిలీ విగ్రహానికి పూల మాలలు వేసి ఈ కార్యక్రమన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో అంధ ఉద్యోగులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ విఠల్‌రావు

ఉరేసుకుని వివాహిత ఆత్మహత్య

నవతెలంగాణ-భిక్కనూర్

ఉరేసుకుని వివాహిత ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన భిక్నూర్ పట్టణంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భిక్కనూర్ పట్టణానికి చెందిన భార్గవి (26) గత కొంతకాలంగా కడుపు నొప్పితో బాధపడుతోంది. కాగా ఆ బాధ భరించలేక, జీవితంపై విరక్తి చెంది మంగళవారం రాత్రి ఇంట్లో రేసుకొని ఆత్మహత్య చేసుకుంది. బుధవారం ఉదయం గమనించిన కుటుంబీకులు భార్గవిని కిందకిదించి ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె మరిణించిందని వైద్యులు తెలుపడంతో పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా మృతురాలికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

ఓవర్‌లోడ్ ఇసుక రవాణా చేస్తున్న వాహనాలపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-బోధన్

సిద్దాపూర్ గ్రామం నుంచి కల్దుర్కి మీదుగా నడుపుతున్న ఇసుక రవాణాను, ఓవర్ లోడ్ ఇసుక వాహనాలను తక్షణమే నిలిపివేయాలని సిద్దాపూర్ గ్రామస్తులు డిమాండ్ చేశారు. పరిమితికి మించి ఇసుకను తరలిస్తున్న టిప్పర్లు, పెద్దపెద్ద టారస్ లారీల వల్ల రహదారులు ధ్వంసం అవుతున్నాయని పేర్కొన్నారు. వే బిల్లు ఉండి నిబంధనల మేరకు ఇసుక తరలించవలసిన వాహనాలు సైతం పరిమితికి మించి ఇసుక తరలించడం ఘోరమని అన్నారు. సంబంధిత అధికారుల ముందే ఓవర్ లోడ్ వాహనాలు వస్తుంటే తమ సమస్య ఎవరికి చెప్పుకోవాలని వాపోయారు. కలెక్టర్, తహసీల్దార్ స్పందించి ఓవర్‌లోడ్ ఇసుక వాహనాలను నియంత్రించాలని గ్రామస్థులు కోరారు. సిద్దాపూర్ ఇసుక పాయింట్‌ను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల ఆర్.ఐ ప్రభాకర్‌కు వినతిపత్రం అందించారు.

మన ఊరు మనబడి పనుల పరిశీలన

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని 1, 22వ వార్డుల్లో గల పలు పాఠశాలల్లో చేపడుతున్న మన ఊరు మనబడి పనులను మున్సిపల్ చైర్మన్ పద్మావతి, మున్సిపల్ డీఈ శివానందం బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు చేపడుతున్న తీరును వారు పరిశీలించారు. పనులలో నాణ్యత కలిగి ఉండాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. అలాగే పనులు త్వరగా పూర్తిచేసి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనం పరిశీలించారు. వారి వెంట కౌన్సిలర్ శరత్‌రెడ్డి, ఏఈ శ్రీనివాస్, ఏఈ శివకృష్ణ ఉన్నారు.

మురికి కాలువల నిర్మాణాలు

నవతెలంగాణ-జుక్కల్

గ్రామ ప్రజల సౌలభ్యం కోసం మురికి కాలువల నిర్మాణాలు జీపీ నిధులతో చేపడుతున్నామని మహమ్మదాబాద్ సర్పంచ్ లక్ష్మెట్టి సాయిలు తెలిపారు. బుధవారం సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామాలలో మురికి కాలువల నిర్మాణాలు చేపట్టినట్టు తెలిపారు.

అంబులెన్స్‌కు తప్పని ట్రాఫిక్ తిప్పలు

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలో వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదు. గాంధీ పార్క్ రైల్వే స్టేషన్ వద్ద రైలు వస్తున్న సమయంలో గల రైల్వే గేటు వేయడంతో ఇరువైపులా భారీ సంఖ్యలో వాహనాలు నిలిచిపోతున్నాయి. దాంతో 15-20 నిమిషాల వరకు వాహనదారులు ఇబ్బంది పడక తప్పడం లేదు. అదే క్రమంలో బుధవారం సాయంత్రం రుద్రూర్ వైపు నుంచి వస్తున్న అంబులెన్స్ రైల్వే గేట్ వద్ద రైలు వస్తున్న సమయంలో గేటు వేయడంతో ట్రాఫిక్‌లో ఆగిపోవలసి వచ్చింది. దాంతో ఈ ట్రాఫిక్ వలన రోగులకు సైతం తిప్పలు తప్పడం లేదని పలువురు వాపోతున్నారు. ఈ రహదారిపై ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేయాలనే కళ నెరవేర లేదు. ప్రభుత్వం ఈ ట్రాఫిక్ ఇబ్బందులు పరిష్కరించేలా ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం త్వరగా చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఎంపీడీవోల డైరీ ఆవిష్కరించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-రామారెడ్డి

ఎంపీడీవోల డైరీని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హైదరాబాదులో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామారెడ్డి ఎంపీడీవో విజయ్ కుమార్ మాట్లాడుతూ.. ఎంపీడీవోల డైరీ ఆవిష్కరించినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రికి శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛాలు అందజేశారు. కార్యక్రమంలో రాజంపేట ఎంపీడీ, దోమకొండ ఎంపీడీవోలు పాల్గొన్నారు.

కార్యకర్తలే పునాదులు

నవతెలంగాణ-బిచ్కుంద

జుక్కల్ నియోజకవర్గంలో బీజేపీ విజయానికి బూత్ లెవెల్ స్థాయి నుంచి సభ్యులు కృషి చేయాలని కార్యకర్తలే బీజేపీ విజయానికి పునాదులని జుక్కల్ నియోజకవర్గ పాలక్ సభ్యులు వివేక్ వెంకటస్వామి అన్నారు. బుధవారం జుక్కల్ నియోజకవర్గంలోని బూత్‌స్థాయి సభ్యులు, కార్యకర్తలతో బిచ్కుంద మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా అధ్యక్షురాలు, జుక్కల్ మాజీ ఎమ్మెల్యే అరుణతార సోమయప్ప స్వామి, మండల అధ్యక్షుడు కిష్టారెడ్డి, శెట్టిపల్లి విష్ణు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలపై చర్చ

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఎస్ఎంసీ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వారు చర్చించారు. అనంతరం ఆరు, ఏడు, ఎనిమిదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచిన మొదటి ద్వితీయ స్థానాలు నిలిచిన విద్యార్థులకు బ్యాడ్జిలను అందజేశారు. అనంతరం మధ్యాహ్న భోజనానికి పాఠశాల ప్రిన్సిపాల్ బలరాంతోపాటు ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ మమ్మాయి నాగరాజు పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్ఎంసి కమిటీ వైస్ చైర్మన్ షీలా, కమిటీ సభ్యులు రామకృష్ణ, సాయిలు, ఇస్మాయిల్, ఉపాధ్యాయులు సంతోష్, సుష్మ, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై కేజీవీల్ ట్రాక్టర్ నడిపితే చర్యలు తప్పవు

నవతెలంగాణ-భిక్కనూర్

బీటీ రోడ్డుపై కేజీవీల్ ట్రాక్టర్‌ను నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ గాంధీ గౌడ్ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలో ట్రాక్టర్ డ్రైవర్లతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ తునికి వేణు, మాజీ సర్పంచ్ బండి రాములు, సొసైటీ చైర్మన్ భూమయ్య, పోలీస్ సిబ్బంది, ట్రాక్టర్ డ్రైవర్లు ఉన్నారు.

పేదలకు అండగా మదన్ మోహన్ ట్రస్ట్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు ఉన్న తెలంగాణా భవన్‌లో మదన్ మోహన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా కంటి అద్దాలను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు మాట్లాడుతూ.. గత నెలలో ఎల్లారెడ్డి మండల కేంద్రం మదన్ మోహన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బాల గౌడ్ ఫంక్షన్ హాల్ వద్ద ఉచిత కంటి శిబిరం నిర్వహించారని, అందులో భాగంగా ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలో గల ప్రజలకు డాక్టర్ల సూచన మేరకు అవసరమున్న వారికి ఉచిత కంటి అద్దాలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా 500 మందికి ఉచిత అద్దాలు అందజేశారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెన్న లక్ష్మణ్, అరిఫ్, బాలరాజు గౌడ్, సర్పంచ్ రవి నాయక్, ఎంపీటీసీ శ్రీధర్‌గౌడ్, మహిళ నాయకురాలు అరుణ, కామారెడ్డి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొండం భరత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి అత్యంత విలువైనది

ఎడపల్లి ఎంపీపీ కే శ్రీనివాస్

నవతెలంగాణ-ఎడపల్లి

ఉపాధ్యాయ వృత్తి అత్యంత విలువైందని, దేశంలో, రాష్ట్రంలోని తొలి మహిళ ఉపాధ్యాయులుగా పని చేసిన సావిత్రిబాయి పూలే నేటి ఉపాధ్యాయులకు ఆదర్శమని ఎడపల్లి ఎంపీపీ కే శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం పీఆర్టీయూ గోడ ప్రతులను ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకొని ఆమె అడుగు జాడల్లో నడుస్తూ బాలబాలికలకు నాణ్యమైన విద్య బోధనలను ఉపాధ్యాయులు అందిస్తున్నారని ఆయన అన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ అంకితభావంతో పని చేస్తూ పాఠశాలలోని బాలబాలికలకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ ఉపాధ్యక్షురాలు రజిత ఎల్లయ్య యాదవ్, ఎంఈవో రామారావు, ఎంపీడీవో గోపాలకృష్ణ, పీఆర్టీయూ మండల అధ్యక్షులు హనుమాన్లు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గంగాశంకర్, మండల ప్రధాన కార్యదర్శి శంకర్, కోశాధికారి అశోక్, పీఆర్టీయూ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే

టీఎల్ఎమ్ మేళా



జుక్కల్ : చాట్‌లను ప్రదర్శిస్తున్న టీచర్లు



భిక్కనూర్‌లో..



రామారెడ్డిలో..

- పలుచోట్ల టీఎల్ఎం మేళాలు

నవతెలంగాణ-విలేకరుల బృందం

జుక్కల్ : గ్రామీణ ప్రాంతాలలో వెనుక బడిన విద్యార్థుల విద్యార్థుల నైపుణ్యతను వెలికి తీసేందుకే టీఎల్ఎమ్ మేళా నిర్వహిస్తున్నట్టు టీఎల్ఎమ్ మండల నోడల్ అధికారి లాలయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం బస్వంత్, ఎంపీయూపీఎస్ పాఠశాల హెచ్ఎం సహదేవ్ సారథ్యంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో బోధిస్తున్న సబ్జెక్ట్ టీచర్స్ వారిగా విద్యార్థులకు ప్రయోగాత్మకంగా ఎలా భోదిస్తున్నారనే విషయాలను, అందిస్తున్న విద్యను ఉపాధ్యాయులు ఒకరికొకరు మించి నైపుణ్యతను, కళాత్మకంగా చాట్‌ల ద్వారా ప్రదర్శించారు. అనంతరం కేమ్రాజ్‌కల్లాలీ ఎంపీయూపీఎస్ తెలుగు, గణితం ఉపాధ్యాయులకు మొదటి బహుమతిని కాంప్లెక్స్ హెచ్ఎం చేతుల మీదుగా ప్రశంసపత్రాలను అందించారు. కార్యక్రమంలో ఎంఈవో, మండల నోడల్ అధికారి లాలయ్య, జుక్కల్, కౌలాస్, ఖండేభల్లూర్ హెచ్ఎంలు బస్వంత్ పటేల్, హీరా జాదవ్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్ : మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తొలిమెట్టు టీఎల్ఎం మేళా కార్యక్రమాన్ని ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, ఎంఈఓ దేవిసింగ్ కలిసి ఆయన ప్రారంభించారు. ముందుగా మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు తయారు చేసిన టీఎల్ఎం సామగ్రిని పరిశీలించారు. అనంతరం ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి మాట్లాడారు. ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, జిల్లా అధికారులు సెక్టార్ ఆఫీసర్ వేణు శర్మ, శ్రీపతి, ఎంఈఓ దేవిసింగ్, తహసీల్దార్ దశరథ్, ప్రధానోపాధ్యాయులు చంద్రకాంత్, రామాంజనేయులు, సంజీవరెడ్డి, విట్టల్, సర్పంచ్ తిరుమల్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ హనుమంత్‌రెడ్డి, కండేరావు పటేల్, హనుమంత్‌రెడ్డి, స్కూల్ చైర్మన్ పర్వయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

సదాశివనగర్ : విద్యార్థులకు, ఉపాధ్యాయులు సులభ పద్ధతిలో బోధించాలని ఎంపీపీ గైని అనసూయ, జెడ్పీటీసీ కమిలి నర్సింలు అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మండల స్థాయి మౌలిక సామర్థ్యాల ప్రగతి, ఉపాధ్యాయ బోధన సామాగ్రి మేళాను స్థానిక ఎంపీపీ గైని అనసూయ, జెడ్పీటీసీ కమ్లి నర్సింలు, వైస్ ఎంపీపీ శ్రీనివాసరెడ్డి, స్థానిక సర్పంచ్ బద్దం శ్రీనివాసరెడ్డి, సొసైటీ చైర్మన్ కమలాకర్ రావు, ఎంఈఓ యోసేపు, ఎంపీటీసీ బీరయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి ప్రేమ్‌దాస్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజేందర్, ఆనంద్, మురళి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సమాజ మార్పులో ఉపాధ్యాయుల పాత్ర గొప్పది

రామారెడ్డి : మంచి సమాజం కోసం, సమాజ మార్పులో ఉపాధ్యాయుల పాత్ర గొప్పదని జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన టిఎంఎల్ మేళలో ప్రతిభ చూపి జిల్లా స్థాయికి ఎంపికైన పోసానిపేట ఉపాధ్యాయులను ఎంపీపీ నారెడ్డి దశరథ్ రెడ్డి తో పాటు, జెడ్పీటీసీ నారెడ్డి మోహన్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ గిరెడ్డి మహేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ ఉదారి నరేష్‌తో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా దశరథ్ రెడ్డి, మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు దీటుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు సులువైన పద్ధతిలో విద్యా బోధన చేయాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కళ్యాణి, జోష్ణవి దేవి, ఎస్ఎంసీ చైర్మన్ బట్టు స్వామి, నారెడ్డి బాల్‌రెడ్డి, టంకర్ రవి, నందు, రవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించాలి

భిక్కనూర్ : విద్యార్థులకు అర్థమయ్యే విధంగా ఉపాధ్యాయులు బోధించాలని డీఈవో రాజు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ఎస్వీగార్డెన్‌లో టిఎల్ఎం మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు ఏ విధంగా బోధించాలో మెటిరియల్ మోడల్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ మోడల్స్‌లో ఉత్తమమైన 4 మోడల్స్ ఎంపిక చేసి ఈనెల 6న జిల్లా కేంద్రంలో, జిల్లా నుంచి ఉత్తమమైన 4 ఎంపిక చేసి రాష్ట్ర టిఎల్ఎం మేళాలో ప్రదర్శించనున్నట్టు డీఈవో రాజు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ ఎల్లయ్య, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు దామోదర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుశాల్, మండల అధ్యక్షుడు శ్రీనివాస్ చారి, ప్రధాన కార్యదర్శి గిరిధర్, నోడల్ అధికారులు యాదగిరి, జయదేవ్, శోభ, రాష్ట్ర ఆర్పీలు సురేందర్, గోపి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బిచ్కుంద : తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా బిచ్కుంద మండల కేంద్రంలో టిఎల్ఎం మేళా మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు అశోక్ పటేల్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. ప్రదర్శనలను జిల్లా స్థాయి అధికారులు వేణుగోపాలశర్మ, శ్రీపతి సెక్టోరియల్ అధికారులు సందర్శించి ఈ ప్రదర్శనల నుండి జిల్లా స్థాయికి 20 ప్రదర్శనలు ఎంపిక చేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి రాములు నాయక్, తహసిల్దార్ రవికాంత్, ప్రధానోపాధ్యాయులు, మండల నోడల్ అధికారి కిషోర్, ఏఎంసీ చైర్మన్ మల్లికార్జున్ పటేల్, ఎంపీటీసీ రాజు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పిట్లం : బోధనోపకరణలతో సులభమైన విద్యనందించవచ్చునని ఎంపీపీ కవితా విజయ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల టీచింగ్ లర్నింగ్ మెథడ్ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు, ఆంగ్లము, గణితము, సామాన్య శాస్త్రము సబ్జెక్ట్‌లకు సంబంధించిన బోధనోపకరణలు తయారుచేసి ప్రదర్శించడం, బోధనోపకరణములు పిల్లలకు విద్యా బోధనలో తోడ్పాటునందిస్తాయని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఎంఈఓ దేవ్ సింగ్ మాట్లాడారు. అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన బోధనోపకరణముల పాఠశాలల ఉపాధ్యాయులకు బహుమతులు అందజేసి జిల్లాస్థాయి ప్రదర్శనకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి విట్టల్, వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి, సర్పంచ్ విజయలక్ష్మి తహసిల్దార్ రామ్మోహన్‌రావు, వివిధ కాంప్లెక్స్ నోడల్ అధికారులు గణేష్ రావు, శ్రీనివాస్, హెమ్ సింగ్ ప్రధానోపాధ్యాయులు వేదశ్రీ, హరి సింగ్ వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సీఆర్పీలు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల సంఖ్యను పెంచాలి

ఎంపీడీవో గోపాలకృష్ణ

నవతెలంగాణ-ఎడపల్లి

మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఉపాధి కూలీల సంఖ్యను పెంచేందుకు గ్రామపంచాయతీ కార్యదర్శులతో పాటు ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు, సీనియర్ మేట్‌లు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎడపల్లి ఎంపీడీవో గోపాలకృష్ణ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన గ్రామపంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రతి గ్రామంలో ప్రకృతి వనం ఏర్పాటు కొరకు మట్టిని తీసుకువచ్చినట్టు ఉతెలిపారు. ప్లాస్టిక్ కవర్లో మట్టిని నింపిన అనంతరం అందులో రకరకాల విత్తనాలను కూలీలతో ఏర్పాటు చేయించాలని అన్నారు. ప్రతి గ్రామంలో రోజుకు 50 నుంచి 100 మంది కూలీలు ఉపాధి పనులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో ఉపాధిహామీ ఏపీఓ గంగారామ్, గ్రామపంచాయతీ కార్యదర్శుల సంఘం ఎడపల్లి మండల అధ్యక్షులు ఉదయభాస్కర్, గ్రామ పంచయతీ కార్యదర్శులు రామిరెడ్డి, ప్రేమ్‌దాస్, శ్రీనివాస్, రమేష్, పద్మావతి, నరేష్, రవి ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరి నాట్లు ఉండడంతో కూలీలు రావడం లేదు

ఎడపల్లి మండలంలో యాసంగి వరి నాట్లు జోరుగా కొనసాగుతుండడంతో ఉపాధి కూలీలు వ్యవసాయ పనులకు వెళుతున్నారని గ్రామపంచాయతీ కార్యదర్శులు అధికారుల దృష్టికి తెచ్చారు. గ్రామాల్లో ఉపాధి పనికి రావాలని కూలీలకు పదేపదే రావాలని చెప్పినప్పటికీ కొంత జాప్యం జరుగుతుందని విన్నవించారు. ఏది ఏమైనప్పటికీ ఉపాధి హామీ పనులను వేగవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని గ్రామపంచాయతీ కార్యదర్శులు స్పష్టం చేశారు. కూలీల సంఖ్యను పెంచేందుకు కృషి చేస్తామన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని బస్వాపూర్ గ్రామంలో సీసీ రోడ్డు పనులను సర్పంచ్ మల్లేష్ మంజుల మల్లారెడ్డి, ఎంపీపీ గాల్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి, ఎంపీటీసీ లీలావతి బాలాగౌడ్‌తో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ఎంపీటీసీ నిధులు 2 లక్షల 50 వేల రూపాయలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించినట్టు తెలిపారు. గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గంప గోవర్ధన్‌కు గ్రామస్తులు తరపున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బిక్షపతి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హనుమంత్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ బుర్రి గోపాల్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు స్వామి, వార్డు సభ్యులు, తదితరులున్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-రామారెడ్డి

మానవసేవనే మాధవ సేవ అని పెద్దలు చెప్పినట్టు కుల మతాలకు అతీతంగా సంపాదించిన దాంట్లో కొంత సమాజంలో పేదలకు చేయూతను అందించడంలో ఎంతో సంతోషం ఉందని డీఎస్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని సింగరాయపల్లిలో తెడ్డు బాల్ నర్సవ్వ బుధవారం మృతిచెందగా, బాధిత కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో ఉందని తెలుసుకున్న శ్రీనివాసరెడ్డి సింగరాయపల్లిలోని వారి ఇంటిలో బాధిత కుటుంబాన్ని మాజీ ఎంపీటీసీ అధికం నర్సాగౌడ్‌తో కలిసి పరామర్శించి, రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు శ్రీనివాస్‌రెడ్డికి శాలువాతో సన్మానించారు. అధికం నర్సాగౌడ్ మాట్లాడుతూ.. శ్రీనివాస్‌రెడ్డి సేవలు మరువలేనివని, మహానుభావుని కన్న తల్లిదండ్రులకు, శ్రీనివాస్‌రెడ్డికి గ్రామం తరపున కృతజ్ఞతలు తెలిపారు. గతంలో రెండుసార్లు గ్రామంలో పేదలకు ఆర్థిక సహాయాన్ని అందించారని గుర్తుచేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు అంకం బాలకిషన్, బాలొల్ల సాయిలు, కిషన్‌గౌడ్, రాజాగౌడ్, సీహెచ్ లింగారెడ్డి, శ్యామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి అయ్యప్ప సేవాసమితి కమిటీ అధ్యక్షుడిగా పద్మ శ్రీకాంత్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి డివిజన్ కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర ఎల్లారెడ్డి అయ్యప్ప సేవాసమితి కమిటీ ఎన్నికలు బుధవారం అయ్యప్ప ఆలయ ఆవరణలో పాత కమిటీ అధ్యక్షులు నామా శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా అయ్యప్ప పడిపూజకు సంబంధించిన లెక్కల రికార్డులు పరిశీలించారు. పాత కమిటీ పదవీకాలం ముగియడంతో కొత్తగా ఎన్నికలు నిర్వహించినట్టు కమిటీ ప్రధాన కార్యదర్శి ఉక్కల్కర్ రాజేందర్ నాథ్ తెలిపారు. ఈ ఎన్నికల్లో శ్రీశ్రీశ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప సేవాసమితి కమిటీ నూతన అధ్యక్షులుగా పద్మ శ్రీకాంత్ (వార్డుకౌన్సిలర్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని, గౌరవ అధ్యక్షులుగా ముదిగొండ చంద్రం, గౌరవ అధ్యకులు, న్యాయసలహాదారులుగా నామ శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ఒంటరిపల్లి కృష్ణారెడ్డి తదితరులను ఎన్నుకున్నట్టు తెలిపారు.

రైతులకు కెపాసిటర్ల పంపిణీ


నవతెలంగాణ-లింగంపేట్



మండలంలోని పర్మల్ల గ్రామంలో రైతులకు కెపాసిటర్లను బుధవారం పంపిణీ చేసినట్టు ట్రాన్స్‌కో ఏఈ అశోక్ తెలిపారు. రైతుల బోర్ మోటార్లు తరచుగా కాలిపోవడంతో ఓవర్ లోడ్ కారణంగా రైతులకు పెనుభారంగా మారుతుందని, ఎల్లారెడ్డి ట్రాన్స్‌కో డీఈ గణేష్ దృష్టికి తీసుకురావడంతో రైతులు నష్టపోకుండా చర్యలు చేపట్టేందుకు ప్రత్యామ్నాయంగా కెపాసిటర్లు అందజేశారు. కార్యక్రమంలో రైతులు బాబు, శ్రీనివాస్, రాజాగౌడ్ రైతులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూంల పరిశీలన

నవతెలంగాణ-జుక్కల్



మండలంలోని చిన్నఎడ్గి గ్రామంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూంను సర్పంచ్ శాలీనిబాయి శివాజీ పటేల్ గ్రామస్తులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శాలీనిబాయి, గ్రామ బీఆర్ఎస్ నాయకుడు శివాజీపటేల్ మాట్లాడుతూ.. డబుల్ బెడ్ రూంలను నిర్మించుకునే వారు స్వంత జాగా ఉన్నవారంటే వారికి కట్టుకునేందుకు జీపీ అనుమతి ఇవ్వనున్నామని తెలిపారు.

అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడితే చర్యలు

నవతెలంగాణ-జుక్కల్

మండల కేంద్రంలో అనుమతి లేకుండా అక్రమ కట్టడాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తప్పవని సర్పంచ్ బొంపెలి రాములు అన్నారు. బుధవారం సర్పంచ్ బి.రాములు అధ్యక్షతన నిర్వహించిన పాలకవర్గం సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ.. పాలకవర్గం సభ్యులు పలు సూచనలు చేశారు. ఇకనుంచి నూతనంగా నిర్మించేవారు, ప్రస్తుతం అనుమతి లేకుండా నిర్మిస్తున్న వారు జీపీకి దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి అనుమతి ఇవ్వనున్నామని తెలిపారు. పన్ను వసూళ్ల వందశాతం చేసేందుకు కృషి చేయాలని సభ తీర్మానించింది. కార్యక్రమంలో సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ ఈవో బలరామ్, బిల్ కలెక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు బిచ్కుంద బంద్

నవతెలంగాణ-బిచ్కుంద

హిందూ దేవుళ్ల, దేవతలను కించపర్చే విధంగా మాట్లాడి హిందువుల మనోభావాలు దెబ్బతిసిన బైరి నరేష్, రెంజర్ల రాజేష్‌పై పీడీ యాక్ట్ కింద కేసు పెట్టాలని కోరుతూ గురువారం అయ్యప్ప స్వాములు, హిందూ సంఘాలు, అఖిల పక్షం ఆధ్వర్యంలో బిచ్కుంద పట్టణ బందుకు పిలుపు నిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని బండాయప్ప మఠ సంస్థనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాటాధిపతి సోమలింగ శివచర్య మాట్లాడారు.

రైతులకు అండగా తెలంగాణ ప్రభుత్వం

నవతెలంగాణ-బిచ్కుంద

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతును రాజుని చేద్దామనే సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుబంధు, రైతు బీమా ప్రకటించి రైతు రుణాలను మాఫీ చేసి రైతులకు అండగా నిలిచారని రైతు సేవా సహకార సంఘం అధ్యక్షులు నాల్చార్ బాలాజీ అన్నారు. బుధవారం బిచ్కుంద మండల కేంద్రంలోని రైతు సేవ సహకార సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులు తీసుకున్న 50 వేలలోపు వ్యవసాయ రుణాలను మాఫీ వచ్చిందని 341 మంది రైతులకు 1 కోటి 14 లక్షల 55 వేల 409 రూపాయలు రుణాలు మాఫీ రాగా వారికి కొత్తగా 192 మంది రైతులకు 1 కోటి 7 లక్షల 58 వేయిలు రూపాయల కొత్త రుణాలను ఇచ్చినట్టు సహకార సంఘం చైర్మన్ తెలిపారు. రైతులు తీసుకున్న రైతు రుణాలను సకాలంలో చెల్లించి లాభం పొందాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఎస్బీఐ మేనేజింగ్ డైరెక్టర్ క్రాంతి కిరణ్‌కు పాలకవర్గ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలభిషేకం చేసిన సిబ్బంది..

రైతు సేవ సహకార సంఘాలలో పనిచేస్తున్న సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పిస్తూ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 44 ద్వారా ఉద్యోగ భద్రతతో పాటు వేతనాలను పెంచినందుకు గాను బిచ్కుంద మండల కేంద్రంలో మీ రైతు సేవ సహకార సంఘం కార్యాలయ ఆవరణలో సిబ్బంది ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో రైతు సహకార సంఘం చైర్మన్ నాల్చర్ బాలాజీ, వైస్ చైర్మన్ యాదవ్ రావ్, సీఈఓ శ్రావణ్, డైరెక్టర్లు దర్పల్ సంజు, శివరాజ్, శంకర్ నాయక్, చంద్రకాంత్ పటేల్, సాయిలు, సంఘం సభ్యులు, డైరెక్టర్లు, రైతులున్నారు.

ప్రజలకు వారధి పత్రికలే

నవతెలంగాణ-ఎడపల్లి



క్యాలెండర్‌లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రభుత్వాలకు, ప్రజలకు వారధిగా నిలిచేది పత్రికలేనని, పత్రికల్లో వాస్తవమైన వార్తల సేకరణ ఉంటుందని ఎడపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి అధ్యక్షులు పోల మల్కారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం ఆవరణంలో నవతెలంగాణ 2023 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ప్రభుత్వాలు చేపడుతున్న అభివృద్ధి పనులతో పాటు రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ ఫలాల గురించి ప్రజలకు తెలియపరిచేందుకు పాత్రికేయులు వారధిగా ఉంటారని ఆయన అన్నారు. కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్ పండరినాథ్ గుప్తా, నవతెలంగాణ విలేకరి పోశెట్టి తదితరులున్నారు.

ఆలయ అభివృద్ధికి ఏఎంసీ డైరెక్టర్ విరాళం

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూర్ పట్టణంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర ఆలయ అభివృద్ధికి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పురం రాజమౌళి విరాళం అందజేశారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా డైరెక్టర్ దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అభివృద్ధికి విరాళం అందజేసిన డైరెక్టర్‌ను ఆలయ కమిటీ సభ్యులు పబ్బ నాగరాజు ఘనంగా సత్కరించి తిరుపతి లడ్డు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ నర్సింలు, ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఆర్టీయూ క్యాలెండర్ ఎంపీపీ చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్షుడు సంతోష్, ప్రధాన కార్యదర్శి కిషోర్, సర్పంచ్ తిరుమలరెడ్డి, సొసైటీ చైర్మన్ హనుమంత్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు చంద్రకాంత్, రామాంజనేయులు, సంజురెడ్డి, ఉపాధ్యాయులు విట్టల్, గంగాకిషన్, జగదీష్, అరుణ జ్యోతి, ధనలక్ష్మి, పీఆర్టీయూ సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి

గురువారం 05 జనవరి 2023

పాఠశాలను సందర్శించిన డీఎల్ఎస్ఏ సెక్రటరీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

జిల్లా న్యాయ సేవాధికారసంస్థ నిజామాబాద్ సీనియర్ సివిల్ జడ్జ్ సెక్రటరి పి. పద్మావతి మహాత్మ జ్యోతి బాపులే బీసీ వెల్ఫేర్ రెసిడెన్సి స్కూల్ (బాలుర కంజర పాఠశాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులను, పడక గదులను, మూత్రశాలలను, కిచెన్, స్టోరూంలను ఆరోగ్యసెంటర్ ను పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని కూడా పరిశీలించి పిల్లలతో పాటు రుచి చూశారు. పిల్లల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో రీజినల్ కో ఆర్డినేటర్ సత్య నాథ్ రెడ్డి, ఇన్చార్జ్ (ప్రిన్సిపాల్) సంయుక్త, వెల్త్ సూపర్ వైజర్ ఎర్రిన, ఉపాధ్యాయులు, డీఎల్ ఎస్ఏ స్టాఫ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేత



నవతెలంగాణ-ఆర్మూర్

నందిపేట్ కేదారేశ్వర ఆశ్రమంలో నిర్వహించే అఖిలాంధ్ర సాధు పరిషత్ సమావేశానికి హాజరు కావలసిందిగా ఆహ్వాన పత్రికను బాలయోగి రాములు మహారాజు ఎమ్మెల్యే, పీయూసీ చైర్మన్ జీవన్ రెడ్డి దంపతులకు బుధవారం హైదరాబాదులో అందజేశారు. కార్యక్రమంలో న్యాయవాది సాయి కష్టారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

స్కీమ్‌వర్కర్ల నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయండి

సీఐటీయూ జిల్లా కమిటీ పిలుపు

నవతెలంగాణ-కంఠేశ్వర్

జనవరి 6న స్కీం వర్కర్ల నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. ఈ మేరకు బుధవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోనిసీఐటీయూ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం డిఎంహెచ్ఓ, పీడీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ అధ్యక్ష, కార్యదర్శులు శంకర్ గౌడ్, నూర్జహాన్ మాట్లాడుతూ.. అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, గ్రామీణ ఉపాధి హామీ, ఎహెచ్ఎంలోని వివిధ స్కీంలు, ఐకేపి: విఓఎలు, సర్వశిక్షా అభియాన్ తదితర 72 స్కీముల్లో తెలంగాణ రాష్ట్రంలో మూడున్నర లక్షల మంది స్కీమ్ వర్కర్లు 40 ఏండ్లకుపైగా పని చేస్తున్నారు. అత్యంత కీలక పథకాల నిర్వహణలో పనిచేస్తున్న వీరికి ఎలాంటి చట్టబద్ధ సౌకర్యాలు కల్పించకుండా ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తుందని తెలిపారు. వారి సమస్యల పరిష్కారం కోసం సిఐటియు చేసిన పోరాటాల ఫలితంగా 2013 మే నెలలో 45 ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, కనీస -వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రైవేటీకరణ ఆపాలని తీర్మానం చేసిందన్నారు. వీటిని అమలు చేయకపోగా కేంద్రప్రభుత్వం స్కీమ్ బడ్జెట్ 60శానికి తగ్గించింది స్కీమ్లను ఎప్పుడైనా నిలుపుదల చేసే విధంగా అధికారాన్ని తన గుప్పిట్లో పెట్టుకుందన్నారు. దీన్ని స్వచ్ఛంద, ప్రైవేట్ సంస్థలకు అప్పగించాలని నిర్ణయం చేసిందని తెలిపారు. పని భారానికి అనుగుణంగా వేతనాలు పెంచడం లేదని అన్నారు. స్కీమ్ వర్కర్లందరూ నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గోవర్ధన్, శ్రీనివాస్ రాజ్, జంగం గంగాధర్ విజయ, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నూర్జహాన్

ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో క్రీడాకారుల ఎంపిక

నవతెలంగాణ-ఆర్మూర్

జిల్లా బ్యాడ్మింటన్ సంఘం ఆధ్వర్యంలో ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్ లో ఉమ్మడి నిజామాబాద్ కామారెడ్డి జిల్లాల బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుల ఎంపిక నిర్వహించారు. ఈ ఎంపికలకు నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల నుండి బాలురు 50, బాలికలు40 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను ఎంపికచేసి ఈనెల 5 నుండి 11వరకు శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు జనవరి 12 నుండి 14వ తేదీ వరకు గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ బోనకల్లు ఖమ్మం జిల్లాలో జరిగే 67వ తెలంగాణ రాష్ట్రస్థాయి జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలకు నిజామాబాద్ జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో బాల్ బ్యాడ్మింటన్ సంఘం జిల్లా అధ్యక్షులు మానస గణేష్, సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామ్, కోశాధికారి రాజేశ్వర్, సంఘ సభ్యులు భాగ్య, భాగ్యశ్రీ, సౌజన్య, సీనియర్ క్రీడాకారులు కార్తిక, అనిల్ పాల్గొన్నారు.

హసకొత్తూరు వాసికి వైస్ ఛాన్సలర్ పేటెంట్ అవార్డు



నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఇంజనీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న మండలంలోని హస కొత్తూరు గ్రామానికి చెందిన బాస అశోక్‌కు వైస్ చాన్సులర్ పేటెంట్ అవార్డు దక్కింది. బుధవారం యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో అశోక్ పరిశోధనకు యూనివర్సిటీ ఉన్నత అధికారులు పేటెంట్ హక్కులు కల్పిస్తూ ప్రశంసా పత్రంతో అవార్డు ను అందజేశారు. గృహ అవసరాల్లో క్లీనింగ్ కు ఉపయోగపడే ఇన్సిటు జనరేటర్ నానో కాంపోసిట్ ఎగ్ షెల్ పౌడర్ తయారీ పరిశోధనలో అశోక్ కు ఈ అవార్డు లభించింది. థాయిలాండ్ పేటెంట్ 17909 లభించడం పట్ల అశోక్ హర్షం వ్యక్తం చేస్తూ రానున్న రోజుల్లో మరిన్ని పరిశోధనలకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈయన గతంలోనే ఉస్మానియా యూనివర్సిటీలో ఫిజిక్స్ లో పీహెచ్‌డీ పూర్తి చేశారు.

ప్రభుత్వ విద్యాసంస్థలను నిర్వీర్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం



నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రభుత్వ విద్య రంగాన్ని గాలికి వదిలేసిందని పిడిఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు పి.రామకష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల.ఆజాద్ విమర్శించారు. నగరంలోని కోటగల్లి లో జరిగిన పిడిఎస్యు జిల్లా కమిటీ సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో కనీస మౌలిక వసతులు, టాయిలెట్స్ విద్యార్థులకు సరిపడా లేవని, మధ్యాహ్న భోజనం వండేందుకు వంట గదులు లేవని, తరగతి గదులు శిథిలావస్థకు చేరుకున్నాయని, సంక్షేమ హాస్టల్స్ లో సరిపడా తరగతి గదులు లేవని, అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని అన్నారు. హాస్టల్స్ గదులకు కిటికీలు, డోర్స్ లేని హాస్టల్స్ కోకొల్లలు ఉన్నాయని, డైనింగ్ హాల్, కిచెన్, బాత్ రూమ్స్ సరిపడా లేక హాస్టల్ విద్యార్థులు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్స్ లో విద్యార్థులకు నాసిరక పౌష్టికాహారాన్ని అందిస్తున్నారని దాని వల్ల ఫుడ్ పాయిజన్ అవుతుందని తెలిపారు. ప్రతి నియోజకవర్గం కేంద్రంగా ఒక ఐటిఐ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాల, ప్రతి మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఎం.నరేందర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్క గణేష్ జిల్లా ఉపాధ్యక్షులు అశుర్, అనిల్ సహాయ కార్యదర్శులు ఎస్.దుర్గ ప్రసాద్ చందు అజయ్ జిల్లా కోశాధికారి డి.నిఖిల్ జిల్లా నాయకులు మహిపాల్ వినోద్ వేణు తదితరులు పాల్గొన్నారు.

వడ్డెర వత్తిదారులకు బడ్జెట్‌లో 3 వేల కోట్లు కేటాయించాలి

రాష్ట్ర అధ్యక్షులు సాయిలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

వడ్డెర వత్తిదారులకు బడ్జెట్లో 3 వేల కోట్ల రూపాయలను కేటాయించాలని వడ్డెర వత్తిదారుల రాష్ట్ర అధ్యక్షులు ఇడగొట్టి సాయిలు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం జిల్లా కేంద్రం లో నాందేవాడ ప్రజా సంఘాల కార్యాలయంలో వడ్డెర వత్తిదారుల జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా ఇడగొట్టి సాయిలు హాజరై మాట్లాడారు. జిల్లాలో అనేక మంది వడ్డెర వతిదారులు వడ్డెర వత్తిని నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. వడ్డెర వత్తిదారులు సమాజంలో ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారన్నారు. వడ్డెరలకు వడ్డెర బంధును వేంటనే ప్రకటించాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. వడ్డెరలకు ప్రమాద బీమా కల్పించాలన్నారు. 50 సంవత్సరాలు నిండిన వడ్డెరలకు 3016 రూపాయాల ఫింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం వడ్డెర వత్తిదారుల ముఖ్య సలహాదారుడు పల్లపు.వెంకటేష్ మాట్లాడుతూ వడ్డెరలకు ప్రతి నియోజకవర్గంలో ఒక గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలన్నారని కోరారు .బడ్జెట్‌లో 3వేల కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బండారు ఎల్లయ్య, దేరంగుల కష్ణ, తదితరులు పాల్గోన్నారు. అనంతరం నూతన కమిటి నీ 26 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



మాట్లాడుతున్న సాయిలు

ఒకరిపై హత్యాయత్నం కేసు నమోదు

వివరాలు వెల్లడించిన ఐదవ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సాయినాథ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలోని ఐదవ పోలీస్ స్టేషన్ పరిధిలో హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ఎస్ఐ సాయినాథ్ వివరాల ప్రకారం.. నిజామాబాద్ ఐదవ టౌన్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగారం ఏరియాలో 300 క్వాటర్స్ కు చెందిన రామగిరి ప్రవీణ్ కుమార్ అనే వ్యక్తికి ఆటోలో ఎక్కే విషయమై డ్రైవర్స్ కాలనీకి చెందినటువంటి నోమన్ అనే వ్యక్తి గొడవ చేసి ప్రవీణ్‌ని కొట్టి కత్తితో గాయపరిచాడు. ప్రవీణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని నోమన్‌ను అదుపులోకి తీసుకొని, కత్తిని సీజ్ చేసి ఆయనపై హత్యాయత్నం కేసుపై రిమాండ్ చేసినట్టు తెలిపారు. రౌడీషీట్ కూడా నమోదు చేయనున్నట్టు చెప్పారు. రౌడీషీటర్లందరినీ మంగళవారం నార్త్ రూరల్ సర్కిల్ ఆఫీస్ కి పిలిపించి ఇన్‌స్పెక్టర్ నరహరి హెచ్చరించారు. రౌడీ షీటర్లపై నిరంతరం నిఘా ఉంచనున్నట్టు తెలిపారు. ఇలాంటి చిన్న తప్పులకు పాల్పడ్డ చట్ట ప్రకారంగా చర్యలు తీసు కుంటామని ఉత్తర మండల రూరల్ సర్కిల్ సిఐ రౌడీషీటర్లకు హెచ్చరించారు.

PUBLIC NOTICE

IN THE COURT OF THE HON'BLE DISTRICT JUDGE AT NIZAMABAD.

GW.O.P.No. 17 of 2022.

Between:-

1. Sri Annagoudolla Naresh goud S/o a vittal Goud, aged about 38 years, Occ: govt employee R/o H.No.5-160/4/1, Makloor village and mandal district Nizamabad.
2. Kum. Annagoudolla Khyathi Vardhini D/o Annagoudolla Naresh Goud, aged about 12 years(Minor) Occ: Student R/o H.No.5- 160/4/1, Makloor village and mandal district Nizamabad. Represented by her guardian and natural father Sri Annagoudolla Naresh goud S/o a vittal Goud, aged about 38 years, Occ: govt employee R/o H.No.5-160/4/1, Makloor village and mandal district Nizamabad.

...PETITIONERS.

AND

To Whomsoever it may concern.

...RESPONDENT.

To

To whomsoever it may concern.

Whereas my client has filed a petition before the Hon'ble District Judge's Court, Nizamabad, for permitting the petitioner No.1 as a guardian to the petitioner No.2 for the purpose of sale the below mentioned properties. So, in order to claim this amount. So, if any person or persons other than my client mentioned above as petitioner, has/have claim any interest over the above said claim, may come forward with an authentic proof that they are concerned above said properties, before the Prl. District Judge's Court, Nizamabad, and the matter is posted to **24.01.2023.**

:::PETITION SCHEDULE- A- PROPERTY:::

The Existing part of open place(Southern side), bearing part of H.No.5-16/4/1) admeasuring (54.88) Sq yards., or (45.88) Sq meters, situated at Makloor village shivar, mandal Makloor Disrttict Nizamabd within the gram panchayath limits of makloor registration sub District Nizamabad(rural) and registration District Nizamabad, bounded by:-

North:- House of Annagoudolla Vittal Goud. South:- Open place Kalleda Pushpa to Annagoudolla Khyathi Vardhini.

East:- House of Nabi sahab.

West:- G.P Road.

:::PETITION SCHEDULE- B- PROPERTY:::

The existing part of opne place (Northernside) bearing part of survey No.1152/E, admeassuring (127.11) Sq yards or (106.28) Sq meters., situated at Makloor village shivar, mandal Makloor Disrttict Nizamabd within the gram panchayath limits of makloor registration sub District Nizamabad(rural) and registration District Nizamabad

Bounded by:

North:- Open place of Annagoudolla Vittal Goud.

South:- Remaining part of same open place of Kalleda Pushpa.

East:- House of Nabi sahab.

West:- G.P Road.

//BY ORDER OF THE COURT//

Yours truly,

B.SATYANARAYANA GOUD

Cell No.9493929108

ADVOCATE, NIZAMABAD

IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL (HON'BLE DIST. JUDGE) :: AT NIZAMABAD

O.P. No. 710 of 2016

Between:-

Munimankyam Vijaya and others

...Petitioners

And

Mr.B.Suresh Goud and others

... Respondents

To:

Mr.Lingala Srikanth S/o. Chandra Mouli, aged major, owner of Car bearing No. AP-25-AQ-0609, R/o. H.No. 10/14/1451, Anandnagar, Varni road, Nizamabad

Whereas, the above petitioner has filed a petition for grant of compensation U/sec.166 (1)(C) of M.V.Act, before this Court. Several times notices sent to you were returned un-served.

Take notice that the above case is posted on 18-1-2023 for your appearance. You are hereby directed to appear in person or through a pleader before the said Court on 18-1-2023 at 10.30 a.m., failing which the matter will be decided in your absence.

(BY ORDER OF THE COURT)

M.KRISHNA REDDY

Advocate - Nizamabad

లక్ష్యసాధన కోసమే ఆదర్శ మండల సమాఖ్యల ఏర్పాటు

జిల్లా గ్రామీణ అభివద్ధి శాఖ అధికారి చందర్ నాయక్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మహిళా సంఘాల సభ్యుల భవిష్యత్తు లక్ష్యాలను, కలలను సాకారం చేయాలనే లక్ష సాధన కోసమే ఆదర్శ మండల సమాఖ్యలను ఎంపిక చేసినట్లు నిజామాబాద్ జిల్లా గ్రామీణాభివద్ధి శాఖ అధికారి చందర్ నాయక్ తెలిపారు.మంగళవారం కమ్మర్ పల్లి మండల మహిళా సమాఖ్య సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. రాష్ట్రంలోని 650 మండల మహిళా సమాఖ్యలలో వంద మండల సమాఖ్యలను ఆదర్శ మండల సమాఖ్యలుగా రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. నిజామాబాద్ జిల్లాలో కమ్మర్‌పల్లి, నందిపేట్, ఆర్మూర్, జక్రాన్‌పల్లి మండలాలను ఆదర్శ మండల సమాఖ్య లుగా ఎంపిక చేశారని వెల్లడించారు. కమ్మర్‌పల్లి మండల సమాఖ్య గతంలో ప్రభుత్వం 71 లక్షల రూపాయల సామాజిక పెట్టుబడి నిధి అందించగా ప్రస్తుతం రెండు కోట్లకు పెంచుకోవడం పట్ల అభినందించారు. బ్యాంకు లింకేజీ రుణాలను లక్ష్యం మేరకు పంపిణీ చేయడం, ఆదాయ వద్ధి కార్యక్రమాలు ప్రోత్సహించడం, సంఘాల నిర్వహణ తీరు సక్రమంగా ఉండడం, సకాలంలో తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించడంలో ఈ మండల సమాఖ్య రాష్ట్ర స్థాయిలోనే ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. స్వయం సహాయక సంఘం, గ్రామ సంఘం, మండల సమాఖ్య వారుగా ప్రత్యేక వార్షిక ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సంతోష్ రెడ్డి, డిపిఎం లు నూకల శ్రీనివాస్, సంధ్యారాణి, నీలిమ, మారుతి, ఏపియం కుంట గంగాధర్, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు లావణ్య, సిబ్బంది, గ్రామ సమాఖ్య ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చందర్‌నాయక్

IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL (HON'BLE DIST. JUDGE):: AT NIZAMABAD

O.P. No. 760 of 2016

Between:

Annela Soumya and others

...Petitioners

And

Mr.B.Suresh Goud and others

...Respondents

To:

Mr.Lingala Srikanth S/o. Chandra Mouli, aged major, owner of Car bearing No.AP-25-AQ-0609, R/o. H.No.10/14/1451, Anandnagar, Varni road, Nizamabad

Whereas, the above petitioner has filed a petition for grant of compensation U/sec.166 (1)(C) of M.V.Act, before this Court. Several times notices sent to you were returned un-served.

Take notice that the above case is posted on 18-1-2023 for your appearance. You are hereby directed to appear in person or through a pleader before the said Court on 18-1-2023 at 10.30 a.m., failing which the matter will be decided in your absence.

(BY ORDER OF THE COURT)

M.KRISHNA REDDY

Advocate - Nizamabad

ఆలూరులో దోమల నివారణమందు స్ప్రే



మందుపిచికారీ చేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-ఆర్మూర్

నూతన ఆలూరు మండల కేంద్రంలో బుధవారం దోమల నివారణకు మందును పిచికారి చేశారు. సర్పంచ్ కళ్లెం మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ దుమ్మాజి శ్రీనివాస్ స్వయంగా వీధి వీధిలో స్ప్రే చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి సహకారంతో వార్డు సభ్యుల ప్రోత్సాహంతో అభివద్ధి పనులు చేస్తున్నట్టు తెలిపారు.

టీవీయూవీ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక (టీవీయూవీ) క్యాలెండరును ఏసీపీ వెంకటేశ్వర్లు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యలపై పోరాటం చేస్తున్న విద్యార్థి సంఘం టీవీయూవీ అని అన్నారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించడంలో టీవీయూవీ ప్రముఖ పాత్ర వహిస్తుందని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కో ఆర్డినేటర్ లాల్ సింగ్, నిజామాబాద్ జిల్లా ఇంఛార్జి నవీన్, సుభాష్, ఆనంద్, మణికంఠ, పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR : NIZAMABAD

ARB No. 155 of 2022

Between:

Kapil Chits (Kakatiya) Pvt. Ltd., Kanteshwar Branch.

.....Disputant

And

Vanga Priyank & Others

.....Opponents

TO,

3. Chinolla Uday Kumar, S/o. Gangadhar, Age: 33years , Occ: Police Constable-251, at Nizamabad 1st Town, P.S., R/o. H.No: 2-51/32, Vill: Mahantham, Mdl: Navipet, Dist: Nizamabad.

...Opponent No. 3

Take notice that the above dispute filed against you and others for recovery of amount, the notice was issued to you, but you have failed to receive the same, the above dispute is posted on 18-01-2023 at 11-00 A.M. for your appearance on that day,you have to appear in person before the Deputy Registrar of chits referred above,other wise the case will be decided exparte,

// BY ORDER OF THIS OFFICE //

Sd/-

DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, NIZAMABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR : NIZAMABAD

ARB No. 193 of 2022

Between:

Kapil Chits (Hyderabad) Pvt. Ltd., Kamareddy Branch.

.....Disputant

And

Chiluka Satyanarayana & Others

.....Opponents

TO,

2. Siricilla Ravinder, S/o. Vittal, Age: 49years., Occ: Health Supervisor, O/o. P.H.C Vill: Errapahad, Mdl: Tadwai, Dist: Kamareddy, R/o. H. No: 4-98/3/10, Sai Sadguru Colony, Vill: Devanpally, Mdl: & Dist: Kamareddy-503111.
3. Teddu Hari Kishan, S/o. Rajaiah, Age: 44years, Occ: S.G.T O/o. M.P.P.S Dist: Kamareddy, R/o. H.No: 3-54, Vill: Bhavanipet, Mdl: Gudem, Dist: Kamareddy-503111.

..Opponent No. 2 & 3

Take notice that the above dispute filed against you and others for recovery of amount, the notice was issued to you, but you have failed to receive the same, the above dispute is posted on 01-02-2023 at 11-00 A.M. for your appearance on that day,you have to appear in person before the Deputy Registrar of chits referred above,other wise the case will be decided exparte,

// BY ORDER OF THIS OFFICE //

Sd/-

DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, NIZAMABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR : NIZAMABAD

ARB No. 162 of 2022

Between:

Kapil Chits (Hyderabad) Pvt. Ltd., Kamareddy Branch

....Disputant

And

Karike Srinivasulu & Others

.....Opponents

TO,

2. Gudipally Sangameshwar Reddy, S/o. Bal Reddy, Age: 39years, Occ: V.R.O O/o. Tahsildhar, Vill: Masanpally, Mdl: Nagireddypet, R/o. H. No: 1-37, Vil: Advilingal, Mdl: Yellareddy, Dist: Kamareddy.
4. Kodaboyina Laxmaiah, S/o. Bagaiah, Age: 46years, Occ: V.R.O O/o. Tahsildhar, Vill: Biknoor, Mdl: Yellareddy, R/o. H. No: 1-72/6, Vill: Perumalla, Mdl: Lingampet, Dist: Kamareddy.
5. Parsa Narayana, S/o. Balakistaiah, Age: 40years., Occ: Business, R/o. H. No: 4-93, Vill: Kalyani, Mdl: Yellareddy, Dist: Kamareddy.

.....Opponent No. 2, 4 & 5

Take notice that the above dispute filed against you and others for recovery of amount, the notice was issued to you, but you have failed to receive the same, the above dispute is posted on 18-01-2023 at 11-00 A.M. for your appearance on that day,you have to appear in person before the Deputy Registrar of chits referred above,other wise the case will be decided exparte,

// BY ORDER OF THIS OFFICE //

Sd/-

DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, NIZAMABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR : NIZAMABAD

ARB No. 151 of 2022

Between:

Kapil Chits (Kakatiya) Pvt. Ltd., Nizamabad Branch.

.....Disputant

And

Nimmala Venkatesh & Others

.....Opponents

TO,

2. Veerapakula Raju, S/o. Lakshmaiah, Age: 29years, Occ: Junior Associate, O/o: S.B.I , Vinayaknagar, Nizamabad, R/o. H. No: 1-49, Vill: Thurkalapalli, Post: Panjugal, Mdl: Kalwakurthy, Dist: Mahabubnagar.
3. Kaira Mohan Goud, S/o. Limba Goud, Age: 35years, Occ: Police Constable-896, at Dharpally, R/o. H. No: 3-102, Vill: Honnajipet, Mdl: Sirikonda, Dist: Nizamabad.
4. Toudu Raju, S/o. Yesaiah, Age: 35years., Occ: Asst Section Officer, O/o: Finance Secretariat, Telangana State,in Hyderabad, R/o. H. No: 2-12/1, Vill: Palda, Mdl: Janapally, Dist: Nizmabad.

.....Opponent No. 2 to 4

Take notice that the above dispute filed against you and others for recovery of amount, the notice was issued to you, but you have failed to receive the same, the above dispute is posted on 18-01-2023 at 11-00 A.M. for your appearance on that day,you have to appear in person before the Deputy Registrar of chits referred above,other wise the case will be decided exparte,

// BY ORDER OF THIS OFFICE //

Sd/-

DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, NIZAMABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR:NIZAMABAD

ARB No. 160 of 2022

Between:

Kapil Chits (Hyderabad) Pvt. Ltd., Kamareddy Branch.

.....Disputant

And

Yelle Naveen Kumar & Others

.....Opponents

TO,

1. Yelle Naveen Kumar, S/o. Venkati, Age: 31years, Occ: Watchmen, O/o. Z.P.H.S (Boys), Chinnamallareddy, Mdl: & dist: Kamareddy, R/o. H. No: 7-142/2, Vill: Chinnamallareddy, Mdl: & Dist: Kamreddy.
4. Kurri Sri Latha, D/o. Narsaiah, Age: 43years., Occ: Jr. Asst, O/o. Z.P.H.S, Vill: Kalwaral, Mdl: Sadashivanagar, Dist: Kamareddy, R/o. H. No: 5-7-119, Sriramnagar Colony, Dist: Kamareddy.
5. Chinthala Naveen Kumar, S/o. Narender, Age: 30years., Occ: Private Employee in Dr. Reddy Laboratories Limited, at Banjara Hills, Hyderabad, R/o.H.No: 7-147/2, Vill: Chinnamallareddy, Mdl: & Dist: Kamareddy.
6. Yelle Laxmi, W/o. Venkati, Age: 59years., Occ: House Hold, R/o. H. No: 7-142/2, Vill:Chinnamallareddy,Mdl: & Dist: Kamareddy.

....Opponent No. 1, 4, 5 & 6

Take notice that the above dispute filed against you and others for recovery of amount, the notice was issued to you, but you have failed to receive the same, the above dispute is posted on 18-01-2023 at 11-00 A.M. for your appearance on that day, you have to appear in person before the Deputy Registrar of chits referred above, other wise the case will be decided exparte,

// BY ORDER OF THIS OFFICE //

Sd/-

DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, NIZAMABAD

బోధనోపకరణాలతో అర్థమయ్యేలా బోధించవచ్చు

నవతెలంగాణ- ఆర్మూర్/ఏర్గట్ల/మాక్లూర్

మౌలిక భాష గణిత సామర్థ్యాల సాధన కార్యక్రమానికి సంబంధించి వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులు తయారుచేసిన బోధనోపకరణాల మేళ బుధవారం ఆదర్శ పాఠశాలలో ఏర్పాటుచేశారు. ఈమేళాను మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినీత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.....ఉపాధ్యాయులు చాలా కష్టపడి బోధనోపకరణాలు తయారు చేశారని, ఇవి పిల్లలకు చాలా ఉపయోగంగా ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో మండలం విద్యాధికారి రాజ గంగారాం, నోడల్ అధికారి వెంకట నర్సయ్య, ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనరహరి, సీతయ్య, కవిత, హరిత, శ్రీదేవి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఏర్గట్ల : మాట్లాడుతున్న ఎంఈవో

ఏర్గట్ల: తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా ఏర్గట్ల మండలస్థాయి టీఎల్ఎం(టీచర్ లెర్నింగ్ మెటీరియల్)మేళాకు ఎంఈఓ ఆంధ్రయ్య అధ్యక్షత వహించి బుధవారం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... రాష్ట్రప్రభుత్వం విద్యార్థుల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తొలిమెట్టులో భాగంగా ఉపాధ్యాయులతో టీఎల్ఎం మేళాను ఏర్పాటు చేశామని తెలిపారు. ఇందులో భాగంగా వివిధ సబ్జెక్టుల్లో చదవడం, రాయడంలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రాథమిక స్థాయిలో సాధించవలసిన విషయాలను గురించి, ముఖ్యంగా గణితంలో వెనుకబడిన విద్యార్థులకు చతుర్విధ ప్రక్రియ గురించి అవగాహన కల్పిస్తారని తెలిపారు. కార్యక్రమంలో మండలానికి చెందిన ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థుల కోసం తయారుచేసిన వివిధ టీచింగ్ మెటీరియల్ లను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఏర్గట్ల సర్పంచ్ గుల్లే లావణ్య గంగాధర్, ఎమ్మార్వో జనార్దన్, ఎంపీడీఓ రాజేశం, ఎఫ్ఎల్ఎన్ మండల నోడల్ అధికారి కె.అనిత, ఎఫ్ఎల్ఎన్ క్లస్టర్ నోడల్ అధికారి మునీరొద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

పరికరాలు బాగున్నాయి

జిల్లా పరిషత్ చైర్మన్ డి. విఠల్‌రావు

మాక్లూర్:విద్యార్థులకు అర్థమయ్యే విధంగా వివిధ రకాల మెలకువలతో బోధించేందుకు తయారు చేసిన పరికరాలు బాగున్నాయని జిల్లా జెడ్పి చైర్మన్ దాదాన్నగారి విఠల్ రావు అన్నారు. బుధవారం మండలంలోని బొర్గం (కె) గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో జరిగిన ఎఫ్ ఎల్ ఎం మేళకు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు తొందరగా అర్థమయ్యే విధంగా బోధించవచ్చని, ఇదే పద్ధతిని జిల్లాలోని అన్ని పాఠశాలల్లో అమలయ్యేలా చూడాలని జిల్లా విద్యాశాఖ అధికారికి ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ మాస్త ప్రభాకర్, కార్పొరేటర్ రాయిసింగ్, డీఈఓ దుర్గా ప్రసాద్, ఎంపీడీఓ క్రాంతి, ఎంఈఓ రాజగంగారెడ్డి, ఎసెంసి చైర్మన్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పత్తిధర తగ్గించిన వారిపై చర్యలు తీసుకోవాలని మంత్రికి వినతి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

రాష్ట్రంలో వ్యాపారులు సిండికేట్ అవతారం ఎత్తి పత్తి ధరను తగ్గించారని, వారిపై చర్యలు తీసుకోవాలని, సీసీఐ ద్వారా కొనుగోలు చేయించాలని, పత్తికి క్వింటాలుకు 5000 రూపాయలు బోనస్ ఇవ్వాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని ఏఐపికేఎస్ నాయకులు కోరారు. అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం (ఏఐపికెఎస్) రాష్ట్ర అధ్యక్షులు రాయల చంద్రశేఖర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.ప్రభాకర్, రాష్ట్ర బాధ్యులు కె.రంగయ్య, బాబన్న, తదితరులు వ్యవసాయశాఖ మంత్రికి బుధవారం హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రాయల.చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో గత సంవత్సరం పత్తి క్వింటాలకు 14000 నుంచి 15000 ధరపలికిందన్నారు. ఈ సంవత్సరం మొదట 8, 9 వేల రూపాయలు ఉన్న ధరను 6000 నుంచి 7000 తగ్గించేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం తమ దష్టికి వచ్చిందని త్వరలోనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.ప్రభాకర్, రాష్ట్ర బాధ్యులు కెచ్చెల రంగారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పంటలకు ఎంఎస్పి నిర్ణయించే విధానం ఆశాస్త్రీయంగా ఉందని, వ్యాపార వర్గాలకు లాభం చేకూర్చే విధంగా ఉంటుందని అన్నారు. దీనికి ఉదాహరణగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పత్తి ఉత్పత్తి ఖర్చు 9000 అంచనా వేసి కేంద్రానికి పంపగా ప్రభుత్వం పత్తికి 6380 రూపాయలు ఎంఎస్పి ప్రకటించడం రైతు వ్యతిరేక విధానానికి అద్దం పడుతుందని అన్నారు. ఎంఎస్‌పీ నామమాత్రంగా ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం 5000 రూపాయలు బోనస్ ఇవ్వాలని కోరారు. ఎంఎస్‌పీ ప్రకటించడంతో పంటల ఉత్పత్తి ఖర్చులను స్వామినాథన్ కమిషన్ సిఫారసులను పరిగణలో తీసుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పద్ధతులు మార్చుకోకపోతే ఆందోళనలు తప్పవని హెచ్చరించారు.

నోటిఫికేషన్లు కాదు..ఉద్యోగాలు భర్తీ చేయాలి

బీజేవైఎం ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ-ఆర్మూర్

నిరుద్యోగులపై రాష్ట్రప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి నిరసనగా భారతీయ జనతా యువ మోర్చా పట్టణ శాఖ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ వేణు గోపాల్ గౌడ్ కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు కలిగోట ప్రశాంత్ మాట్లాడుతూ.... డబ్బులు వసూలు చేసుకుని తన ఆర్థిక ఇబ్బందులు తొలగించే ప్రయత్నంలో భాగంగానే ఈ నోటిఫికేషన్లు వేశారని, ఉద్యోగ కల్పన కోసం కాదని అన్నారు. వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్ ద్వారా ఎన్నికల ముందు ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్‌చేశారు. మేనిఫెస్టోలో పెట్టిన నిరుద్యోగ భతి ఇవ్వడమా లేదా నిరుద్యోగులకు క్షమాపణలు చెప్పడమా తేల్చుకోవాలని అన్నారు. ఎస్సై, పోలీసు ఉద్యోగాల భర్తీలో దేశంలోని ఇతర రాష్ట్రాల్లోలా నిబంధనలే ఉండాలని, డిమాండ్ చేశారు. లేకుంటే రాబోయే రోజుల్లో యువత తమ చేతులతో బీఆర్ఎస్ ప్రభుత్వ పాడె మోయడం ఖాయమని. అన్నారు. కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు జెస్సు అనిల్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు పాన్ శీను, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కొంతం మురళి, బిజెపి సీనియర్ నాయకులు కర్ణం కష్ణ గౌడ్, బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి పసుపుల సాయికుమార్, ఉపాధ్యక్షులు పెద్దోళ్ల భరత్, చిలుకూర్ సాయినాథ్ రెడ్డి, కార్యదర్శులు అశ్లీల వంశీ, చింత కింద హరిశివ పవన్ తదితరులు పాల్గొన్నారు.

చెత్త రహిత నగరమే లక్ష్యంగా పని చేయాలి

- మేయర్ దండు నీతూ కిరణ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

చెత్త రహిత నగరమే లక్ష్యంగా పనిచేయాలని నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూ కిరణ్ శేఖర్ మున్సిపల్ అధికారులు, సిబ్బందికి తెలిపారు. బుధవారం నగరంలోని నాగారం ప్రాంతంలోగల డంపింగ్ యార్డ్ ను మేయర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కాలుష్య రహిత, చెత్త రహిత నగర నిర్మాణానికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని అన్నారు. ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరించే వాహనాలను డంపింగ్ యార్డ్ వద్ద తనిఖీ చేసి నిర్ణిత బరువు కన్న తక్కువ సేకరిస్తున్న వాహన డ్రైవర్లకు, జవాన్లకు మందలించారు.అక్కడే ఇంచార్జి ఎంహెచ్ఓ సాజిద్ అలీ, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు నటరాజ్ గౌడ్, శ్రీకాంత్, ప్రశాంత్, మహిపాల్, సునీల్‌తో సమావేశం నిర్వహించారు. చెత్త సేకరణపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని చెత్త రహిత నగరమే లక్ష్యంగా పని చేయాలని పనితీరు బాగాలేకపితే చర్యలు తప్పవని అన్నారు.

పెన్షనర్ల డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కంఠేశ్వర్

రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ప్రచురించిన క్యాలెండర్ డైరీని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి బుధవారం ఆవిష్క రించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విశ్రాంత ఉద్యోగులు క్యాలెండర్లను ముద్రించడం పట్ల అభినందించడంతోపాటు ఇవి ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ చిత్రా మిశ్రా, సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మామిడ్యాల రవీందర్ పడాల భోజాగౌడ్ కోశాధికారి ఆశయ్య తాలూకా బాధ్యులు జగత్ రెడ్డి రంగయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ర్యాంకుల బ్యాడ్జీలు అందజేత

నవతెలంగాణ-ముప్కాల్

మండలకేంద్రంలోని న్యూ హరిజోన్స్ పాఠశాలలో 2022-23లో ఉత్తమ విద్యా నైపుణ్యం ప్రదర్శించిన విద్యార్థులకు తరగతుల వారీగా ర్యాంకులతో కూడిన బ్యాడ్జీలను బుధవారం పాఠశాల ఆవరణలో విద్యార్థుల తల్లిదండ్రుల మధ్య అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చంద్రవిలాస్ మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడలు, సాంస్కతిక కార్యక్రమాలు సైతం నేర్పిస్తున్నామన్నారు. తల్లిదండ్రులు పిల్లల చదువు, నైపుణ్యంపై దష్టి సారించాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రవిలాస్, కరస్పాండెంట్ రత్నాకర్, ఉపాధ్యాయ బందం అలివేణి, రాగిణీ, నవనిత, శిరీష, సౌమ్య పాల్గొన్నారు..

సైబర్ సురక్షిత జాతీయ భద్రతపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-మాక్లూర్

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సైబర్ సురక్షిత జాతీయ భద్రతపై అవగాహన సదస్సు ఎస్ఐ యాదగిరి గౌడ్ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సెల్‌ఫోన్‌లో గేమ్స్ ఆడుతూ అకౌంట్‌లోని డబ్బులను కోల్పోకుండా తద్వారా జరిగే అనర్థాలను వివరించారు. అలాగే ఇంస్టాగ్రామ్ యాప్ ద్వారా అబ్బాయిల చేతిలో అమ్మాయిలు మోసపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ విధమైన నేరాలను అరికట్టడం కోసం ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే 1930 నెంబర్ కి ఫోన్ చేయాలని సూచించడం జరిగింది. కార్యక్రమంలో కానిస్టేబుల్ విజయబాబు, రవీందర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్టీ బాలికల హాస్టల్ ఏర్పాటు చేయాలి:ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలో ఎస్టీ బాలికల హాస్టల్ ఏర్పాటు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ డివిజన్ కార్యదర్శి సిద్ధాల నాగరాజు అన్నారు. బుధవారం తహసీల్దార్ వేణు గోపాల్ గౌడ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టళ్లలోని సమస్యలు పరిష్కరించాలని, విద్యార్థులకు మెనూ పెంచాలని, డాక్టర్స్‌ను ఏర్పాటు చేయాలని హాస్టళ్లకు సొంత భవనాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఆర్మూర్ పట్టణంలోని ఎస్టీ గర్ల్స్ హాస్టల్ లేకపోవడంతో ఆర్మూరు చుట్టుపక్కలగల ఎస్టీవిద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని తెలిపారు. గతంలో ఎన్నిసార్లు ఉద్యమాలు చేసిన ఇప్పటివరకు ఎస్టీ హాస్టల్ నిర్మించకపోవడం సిగ్గుచేటని అన్నారు. వెంటనే ప్రభుత్వం చొరవ తీసుకొని ఎస్టీ గర్ల్స్ హాస్టల్ ఏర్పాటు చేయాలని తెలిపారు.

జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ జట్టు శిక్షణ శిబిరం

నవతెలంగాణ-ఆర్మూర్

నిజామాబాద్ జిల్లా జూనియర్ ఉమెన్ హ్యాండ్ బాల్ జట్టు శిక్షణ శిబిరం ముగించుకొని ఖమ్మం జిల్లాలో ఈనెల 5, 6న జరగబోయే 44వ తెలంగాణ రాష్ట్రస్థాయి జూనియర్ బాలికల హ్యాండ్‌బాల్ పోటీల్లో పాల్గొనడానికి జట్టు బయలుదేరిందని నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ హడాక్ కమిటీ చైర్మన్ గంగమోహన్ చక్రు తెలిపారు.

జిల్లా హ్యాండ్ బాల్ హడాక్ కమిటీ ఆధ్వర్యంలో నాలుగు రోజులుగా పట్టణంలోని టీఎస్ డబ్ల్యూఆర్ఎస్ స్కూల్లో కొనసాగుతున్న శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి బుధవారం ముఖ్య అతిథులుగా అప్పాల గణేష్ హాజరై మాట్లాడారు. రాష్ట్రస్థాయిలో జిల్లా జట్టు మొదటి స్థానం గెలుపొందాలని అన్నారు. రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొనబోయే నిజామాబాద్ జిల్లా జూనియర్ ఉమెన్ హ్యాండ్ బాల్ జట్టుకు క్రీడా దుస్తులను వితరణ చేశారు. కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ సంఘం అడక్ కమిటీ కన్వీనర్ పింజ సురేందర్, కో కన్వీనర్ గట్టడి రాజేష్, హ్యాండ్ బాల్ ఎన్ఐఎస్ కోచ్ రాజేశ్వర్, వ్యాయామ ఉపాధ్యాయుడు రాజేందర్, కత్తి శ్రీనివాస్, క్రీడాకారులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి హ్యాండ్‌బాల్ టోర్నమెంట్‌లో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండలంలో గల ధర్మారం బీ సిఓఈ తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల విద్యార్థులు గత నెల ఆర్మూర్ లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహించిన నిజామాబాద్ జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ టోర్నమెంట్ లో మంచి ప్రతిభ కనబరిచిన నవనీత, సన్నిధి, నవ్యను బుధవారం గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ సంగీత అభినందించారు. గత నెల ఆర్మూర్ సాంఘిక సంక్షేమ పాఠశాలలో నిర్వహించిన నిజామాబాద్ జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ టోర్నమెంట్‌లో మంచి ప్రతిభ కనబరిచిన నవనీత, సన్నిధి, నవ్య ఈ నెల ఖమ్మంలో 4,5, 6 తేదీల్లో జరగబోయే 44వ రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొననున్నారు. పాఠశాల, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ నీరాజ రెడ్డి, పీఈటి జోష్ణ ఉపాధ్యాయ బందం అభినందించారు.